కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 26, మార్చి 2026 16 పేజీలు



### రామగుండం కార్పొరేషన్‌లో
# అంకెలే తప్ప.. అభివృద్ధి ఎక్కడ?

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నగరపాలక సంస్థలో బుధవారం జరిగిన బడ్జెట్ మరియు సాధారణ సమావేశం కేవలం అంకెల గారడీగా మిగిలిపోయింది. మేయర్ మహంకాళి స్వామి ప్రవేశపెట్టిన రూ. 248.66 కోట్ల బడ్జెట్ వాస్తవ పరిస్థితికి దూరంగా ఉందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగరంలో కనీస సౌకర్యాల కల్పనలో విఫలమైన పాలకవర్గం, ఆదాయం పెంపు పేరుతో సామాన్యులపై పన్నుల భారం మోపేందుకు సిద్ధమవ్వడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

అంచనాలకే పరిమితమైన రూ. 248 కోట్ల బడ్జెట్
జీతాలు, కరెంట్ బిల్లులకే చాలని ఆదాయం..
పన్నుల భారానికి సిద్ధమవుతున్న పాలకవర్గం
రెండేళ్లుగా పనులు కాగితాలకే పరిమితం విపక్షాల విమర్శ




2లో



# విషపు పొగ.. రోగాల సెగ..!

డంప్ యార్డులో మెడివెస్ట్
వ్యర్థాల విచ్చలవిడి తరలింపు
అధికారులకు అది
"మామూలే"నా...?

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు తుంగలో తొక్కుతూ, ప్రమాదకరమైన మెడికల్ వేస్ట్‌ను సాధారణ చెత్తతో కలిపి కరీంనగర్ డంప్ యార్డుకు తరలిస్తుండటం కలకలం రేపుతోంది. ఆసుపత్రులు, క్లినిక్‌ల నుండి వచ్చే ప్రమాదకర వ్యర్థాలు శాస్త్రీయంగా నిర్వీర్యం చేయాల్సి ఉండగా,కొన్ని సందర్భాల్లో అవి సాధారణ చెత్తతో కలిసిపోతున్నాయనే సమాచారం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తుంది.

2లో

### కొబ్బరికాయతో పూజా సామాగ్రి
# విడదీయడమే వివాదమా ??

ముంచుకొస్తున్న చిన్న జయంతి
31 తో ముగుస్తున్న దుకాణాల కాలపరిమితి
కొత్త టెండర్లకు ఆసక్తి చూపని వైనం!
మూడోసారి ముచ్చటగా వాయిదా పడ్డ కొండగట్టు టెండర్లు
ఈనెల 30న మళ్లీ టెండర్ల ప్రక్రియ
భారీగా తగ్గనున్న అంజన్న ఆదాయం ?
కొలిక్కి రాకపోతే దేవస్థానం ఆధ్వర్యంలోనే వ్యాపారాలు .?

16 లో



మల్యాల/ప్రభాత వార్త తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వివిధ దుకాణాల నిర్వహణకు ఏప్రిల్ ఒకటి నుండి ఏడాది పాటు హక్కులు కల్పించడం కి నిర్వహిస్తున్న టెండర్ల కథ రోజుకో మలుపు తిరుగుతుంది, ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడ్డ టెండర్లను కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేయగా, టెండర్ దారులు కనీసం ఒక్క డీడీ కూడా సమర్పించకపోవడంతో బుధవారం టెండర్ల ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో అధికారులు ముచ్చటగా మూడోసారి టెండర్లను వాయిదా వేసి తిరిగి ఈనెల 30న నిర్వహిస్తామని వెల్లడించారు,



విధి లేని పరిస్థితిలో

2లో

# పార్టీ వీడుతున్నా..

ఇంకా ఎంతకాలం ఈ అవమానాలు..
ఈ మానసిక క్షోభ. సీనియర్ నాయకుడు నీ అయిన మానసికంగా హింసించారు
కార్యకర్తల హక్కులను దోచుకున్నారు
కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా
జీవన్ రెడ్డి వెంటే ఉంటామని ముక్తకంఠంతో నినదించిన అభిమానులు..కార్యకర్తలు..
కన్నీరు పెట్టుకున్న కార్యకర్తలు.. కాంగ్రెస్ పార్టీకి శాపనార్థాలు..పెట్టిన కార్యకర్తలు..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
ఇంకా ఎంతకాలం అవమానాలు మానసిక క్షోభ భరించక వీధి లేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ పవీ డుతున్నానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ కండువా వేసుకొని ఇందిరా భవన్ నుండి బుధవారం అభిమానులు, కార్యకర్తలు, నాయకుల నినాదాల మధ్య స్థానిక జంబి హనుమాన్ ఆలయం వరకు కాలినడక వెళ్ళి కొబ్బరికాయ కాయ కొట్టి, పూజలు చేసి అనంతరం జగిత్యాల పట్టణంలోని గొల్లపల్లి రోడ్డులో గల బండారి గార్డెన్ వరకు వాహనంలో జీవన్ రెడ్డితో నా అనుచరులతో తరలి వెళ్లారు. సమావేశానికి జగిత్యాల నియోజకవర్గం నుండే కాక చొప్పదండి ధర్మపురి కోరుట్ల మానకొండూర్ తదిత నియోజకవర్గాల నుండి అభిమానులు కార్యకర్తలు సమావేశానికి తరలివచ్చారు.

# విషపు పొగ...రోగాల సెగ..!

మొదటిపేజీ తరువాయి

### డంప్ యార్డే చిరునామా:

మెడికల్ వెస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ ప్రకారం వ్యర్థాలను వేరు చేయాలి,కానీ ఇక్కడ అంతా మిక్సింగ్ మాయాజాలం నడుస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇన్సినిరేటర్ల ద్వారా దహనం కావాల్సిన సూదులు, సిరంజీలు, రక్తంతో కూడిన బ్యాండేజీలు నేరుగా మున్సిపల్ డంప్ యార్డుల్లో దర్శనమిస్తున్నాయి.

### కాంట్రాక్టర్ పాత్రపై నీలినీడలు:

బయోమెడికల్ వ్యర్థాల సేకరణ బాధ్యత తీసుకున్న సంస్థ కేవలం రికార్డులకే పరిమితమైందా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో అసలు ఏం జరుగుతోందనే ఆందోళన నగర ప్రజల నుంచి వ్యక్తం అవుతుంది..మెడికల్ వెస్ట్ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన సదరు క్రాంటాక్టర్ సంస్థ ఇన్సినిరేటర్ యూనిట్ పనితీరుపై కూడా చర్చ సాగుతోంది. ఒప్పందం ప్రకారం వ్యర్థాలను సేకరించి, శాస్త్రీయంగా దహనం చేయాలి. అయితే, అన్ని వ్యర్థాలు నిజంగా ఇన్సినిరేటర్ వరకు చేరుతున్నాయా..లేక కేవలం రికార్డుల పరంగా మాత్రమే ప్రక్రియ కొనసాగుతోందా..అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.కొన్ని వర్గాల అభిప్రాయం ప్రకారం, సర్టిఫికేట్ జారీ ప్రక్రియ సక్రమంగా ఉన్నప్పటికీ, ఫీల్డ్ స్థాయిలో అమలుపై సందేహాలు ఉన్నాయనే చర్చ కొనసాగుతుంది. ఈ విషయంపై అధికారిక స్పష్టత రావాల్సిన అవసరం ఉందని కొంతమంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.. డంప్ యార్డులో సాధారణ చెత్తతో పాటు వైద్య వ్యర్థాలు కనిపిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇంజెక్షన్ సూదులు, బ్యాండేజ్‌లు, ప్లాస్టిక్ మెడికల్ వస్తువులు వంటి పదార్థాలు బయటపడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

### ప్రజల్లో ఆందోళన:

డంప్ యార్డులకు సమీపంగా నివసించే ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంప్ యార్డ్ వ్యర్థాలతో దుర్వాసన, కాలుష్యం పెరగడమే కాకుండా, సంక్రమణ వ్యాధుల ముప్పు కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ప్రమాదానికి గురయ్యే అవకాశముందని పేర్కొంటున్నారు. సంబంధిత శాఖలు కాలుష్య నియంత్రణపై నిరంతర పర్యవేక్షణ చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రికార్డుల తనిఖీ, యాదృచ్ఛిక పరిశీలనలు, నిబంధనల అమలు వంటి చర్యలు తప్పనిసరి. అయితే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను, పర్యవేక్షణలో ఎక్కడైనా లోపాలు ఉన్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### అధికారుల పర్యవేక్షణ ఏది...?

కాలుష్య నియంత్రణ మండలి, మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సర్టిఫికేట్లు జారీ చేయడంలో ఉన్న శ్రద్ధ, క్షేత్రస్థాయి తనిఖీల్లో కనిపించడం లేదని స్పష్టమవుతోందనే చర్చ కొనసాగుతుంది..ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, కరీంనగర్ నగరాన్ని ఆరోగ్య సంక్షోభం నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. పారదర్శకమైన విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడే వారిని శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నగర ప్రజలు కోరుతున్నారు..

### స్థానిక ప్రజలు:

మా ప్రాణాలతో చెలగాటమాడకండి. డంప్ యార్డుల్లో మెడికల్ వెస్ట్ వేయడం వెంటనే ఆపాలి. బాధ్యులైన ఆసుపత్రులు,కాంట్రాక్ట్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

# విధి లేని పరిస్థితిలో పార్టీ వీడుతున్న..

మొదటిపేజీ తరువాయి

### ఎన్నికల్లో గెలవడం ఓడటం సహజం..

ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల ఐక్యతకు చిహ్నామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎవరు ముందుకు రాని పరిస్థితిలో సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీ ఐక్యతకు నిదర్శనం అన్నారు 1996 శాసన సభ ఉప ఎన్నికల్లో 1 లక్ష ఓట్లు పోలైతే 54 వేల మెజార్టీ తో గెలుపొందిన అన్నారు.ఉప ఎన్నికల్లో 73 శాతం ఓట్లతో గెలుపొందిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రంలో లేదు అన్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కెసిఆర్ పై 2006, 2008 పార్లమెంట్ ఉప ఎన్నికల్లో అధిష్ఠానం ఆదేశాల మేరకు పోటీ చేసి ఓడిపోయాను అన్నారు.2014 ఎన్నికల్లో రాష్ట్రంలో టీఆర్ ఎస్ గెలుపొందితే ఉత్తర తెలంగాణ జలాల్లో ఏకైక శాసన సభ్యుడిగా ఎన్నికయ్యాను.ప్రజల పక్షాన ప్రజల గొంతుకగా వినిపించాను అన్నారు.2018 లో ఎమ్మెల్యేగా ఓడినా2019 ఉమ్మడి నాలుగు జిల్లాల్లో మొదటి ప్రాధాన్యత ఓటుతో ప్రశ్నించే గొంతుకగా ఎమ్మెల్సీగా గెలుపొందిన పార్టీకి ప్రజలకు సేవలు అందించాను అన్నారుశాసన మండలి లో ఏకైక సభ్యుడిగా ఒంటరి పోరాటం చేసిన.కాంగ్రెస్ పార్టీ 65 స్థానాలు, ఒకటి సీ పీ ఐ7 గురు ఎం ఐ ఎం సపోర్ట్ ఉండగా.. మెజారిటీ ఉండి కూడా బీ ఆర్ ఎస్ పార్టీ పది స్థానాల్లో ఫిరాయింపులు ప్రోత్సహించారు ఎందుకో తెలియడం లేదన్నారుదశాబ్ద కాలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై దౌర్జన్యం చేసిన వారిని మళ్ళీ పార్టీ లో స్థానం కల్పించారు వారు మా కార్యకర్తలపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారుస్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల ను దోచుకన్నారు వారికి ఎలాంటి పదవులు లేకుండా నిరీక్షి స్తున్నారు అన్నారు విధి లేని పరిస్థితిలో బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్నాం. మీ హక్కుల కు భంగం కలుగనివ్వమని కేసి వేణుగోపాల్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు మాట ఎందుకు తప్పరో తెలియాలి అన్నారుజగిత్యాల మార్కెట్ కమిటీ మారు గంగారెడ్డి, రాయికల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి నియామకంలో అందరూ ఏకాభిప్రాయం తెలిపారు అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ను కలసి మార్కెట్ కమిటీ చైర్మన్ ల ప్రతిపాదనలు అందజేయాగ వేం నరేంద్ర రెడ్డికి అప్పగించగా..ఏమైంది అని అడిగితే నాది ఏముందీ నాది పోస్ట్ మాన్ ఉద్యోగం సి ఎం ఏది చెప్తే ఆది చేస్తా అన్నారు.సీఎం అమెరికా పర్యటన నుండి తిరిగి వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ చైర్మన్ పోస్టుల కోసం రెండో ప్రతిపాదన చేశారు దీంతో పోస్టులు అన్ని పెండింగ్లో ఉన్నాయి అన్నారుదశాబ్దాల తరబడి నాకు అండగా నిల్చిన నాయకుడు అతి కిరాతకంగా హత్యకు గురైతే నేను స్పందించలా వద్దా అన్నారుఓ కాంగ్రెస్ కార్యకర్త అతి దారుణంగా నది బజారులో చంపబడితే కనీసం సి ఎం రేవంత్ రెడ్డి ఏం జరిగింది అని కూడా అడుగలేదు ఇది సమంజసమేన అన్నానా స్థాయి ముఖ్యమంత్రి ఓదార్పు కోరునుకే స్థాయి కాదా..అని నిలదీశారు.కార్యకర్తల శ్రమతో ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చింది. కనీసం కార్యకర్తకు అండగా నిల్వాల వద్దా. ఈ బాధ జీర్ణించుకోలేక ఏ ఐ సీ సీ కి లేఖా రాసిన అన్నారుచనిపోయిన కార్యకర్త కుటుంబానికి అండగా నిలువలసిన నైతిక బాధ్యత లేదా సీఎంకు కాంగ్రెస్ పార్టీకి లేదా అన్నారుమార్కెట్ కమిటీ ప్రతిపాదన నిలుపకుండా నియామకం చేపడితే బతికి ఉండేవారేమో అన్నారు గంగారెడ్డి మరణం లో నాది బాధ్యత ఉంది అని భావిస్తున్న..రెండేళ్లు గడుస్తుంది..మార్కెట్ కమిటీ నియామకం అయితే ఒక టర్మ్ పూర్తి అయ్యేది ఎందుకు ఇవ్వడం లేదు అన్నారు.ఇదేమిటి కాంగ్రెస్ నా కార్యకర్తల హక్కు అధిష్టానం సంయమనం పాటించాలి అన్నారు.ముఖ్యమంత్రి స్వయంగా అడ్లూరి లక్ష్మణ్ సాక్షి గా ఉత్తర్వులు జారీ చేయమని చెప్పిన తర్వాత కూడాఅమలు చేయకపోతే ఎలా అన్నారుకార్యకర్తలు బలి అవుతుంటే వారికి అండగా నిలవకపోతే పార్టీ లో ఏవిధముగా కొనసాగటం అన్నారుదేవాలయాల కమిటీలో,ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలో కూడా మాకు కనీసం సంచారం ఇవ్వడం లేదు అన్నారుబీ ఆర్ ఎస్ పాలనలో అరచకం చేసిన పోలీస్ యంత్రాంగం మళ్ళీ తీసుకువచ్చారు అన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం మాది అని భావన ఉండాల వద్దా మీరే చెప్పండి అన్నారుఒకవైపు స్పీకర్ పరిధి లో బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే ఫిరాయింపు విచారణలో ఉండాగాంధీ భవన్ లో స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహ రచన సమావేశంలో ఎమ్మెల్యే సమావేశానికి రావడం ఎంతవరకు సమంజసం అన్నారురాహుల్ గాంధీ జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో ముందుకు వెళ్తుంటే ఇక్కడ మాత్రం అరాచక పాలన నడుస్తుంది అన్నారుఒక పార్టీ లో ఎమ్మెల్యే గా గెలిచిపార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీ ఫారం మీద పోటీ చేయడం దేనికి సంకేతం అన్నారుపార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గంలో ఓడిపోయింది అన్నారు ఈ వయసులో నాకు బయటకు వెళ్లలని లేదు కానీ మానసికంగా హింసిస్తున్నారు కాబట్టే పార్టీ వీడికి వెళ్లడం జరుగుతుందన్నారుపెట్టుబడి దారులు నాగార్జునసాగర్ ఉప ఎన్నికలు ఉన్నాయని వాయిదా వేశారుపీ సీ సి అధ్యక్ష స్థాయి వ్యక్తిని నియోజక వర్గంలో నా హక్కుల కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి తీసుకువచ్చారు అన్నారు ఎమ్మెల్సి జీవన్ రెడ్డి ఎదగకుండా అణగదొక్కాలని..రేవంత్ రెడ్డి ఆలోచన చేశారు అన్నారు.ఎదిరించి పోరాటం చేయం నాకు కొత్త కాదు.చంద్రబాబును, కెసిఆర్ ను ఎదిరించి పోరాటం చేసిన.రేవంత్ రెడ్డిను ఎదిరించి పోరాటం చేస్తా అన్నారు ఎదిరొస్తే పోయేది ఏముంది.. ఇంకా ఎంతకాలం ఈ అవమానాలు.. ఎంతకాలం ఈ మానసిక క్షోభ భరిస్తామన్నారునీ అడుగులకు మడుగులు మడుగు లు ఒతేవారు..కావాలి..మీకుఎదిరించే వారు వద్దు.. రాహు లా గాంధీ ఆలోచనకు అనుగుణంగా నడిచేవాడినిపై అణగదొక్కుంటున్నారు. అన్నారువేం నరేంద్ర రెడ్డి ఎవరు..చిన్న రెడ్డినీ తనకు జరిగిన అవమానికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన దిశగా తీసుకువచ్చారు అన్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాది..అడ్డు వేస్తే తొక్కుత అంటున్నారు. ఎంత మంది తొక్కుతారు..అని నిలదీశారు.మమ్మల్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదు అన్నారుకార్యకర్తలను గౌరవించడం తెలుసుకో..నాలుగు దశాబ్దాలుగా అండగా నిల్చిన కార్యక్తలు నాకు తోడుగా నిలవాలని కోరుకున్న దేవుడు అవకాశం ఇస్తే జగిత్యాలను జాతీయ స్థాయిలో గుర్తు వచ్చేలా అభివృద్ధి చేస్తా..రెండేళ్లు అవమానాలతో గడిచిపోయింది అన్నారుమిగిలిన రెండేళ్లు పోరాటం చేద్దాం..అని పిలుపునిచ్చారు.మన హక్కుల కోసం.. ధర్మ కోసం పోరాటం చేద్దాం..... నాకు అండగా నిలువండి అన్నారు..నేను ముఖ్యమంత్రిని కావలనీ కోరుకోలేదుమీ తొక్కుడు భరించలేక.. స్వేచ్ఛ కోరుకుంటున్న..మమ్మల్ని బతుకన్నివ్వండి అన్నారుఇకనైనా కాంగ్రెస్ కార్యకర్తల హక్కుల రక్షి స్తారని కోరుకుంటున్న అన్నారునా తోడు నిలిచేందుకు ముందుకు వచ్చే వారందరూ చేయి ఏథాలనీ పిలుపునివ్వగా అభిమానుకు, నాయకులు నినాదాలు చేస్తూ చేయి ఎత్తి మద్దతు తెలిపారు.రాజీనామా పత్రం విడుదల చేసి, కాంగ్రెస్ పార్టీ కండువా తీసేసి, ఆకు పచ్చ కండువా మెడలో కప్పుకున్నారు.కార్యకర్తలు.. అభిమానులు.. నాయకులు మాట్లాడుతూ..జీవన్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తాం..జీవన్ రెడ్డి వెంటే నడుస్తాంజగిత్యాల మరో జైత్ర యాత్ర మొదలవుతుంది..జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అవమానించిన తీరు పై నిరసన వ్యక్తం చేస్తూ పార్టీ కి రాజీనామా చేస్తున్నాం అన్నారుపార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ కి అండగా నిలుస్తూ, కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చిన జీవన్ రెడ్డికి మద్దతు నిలుస్తాం అన్నారు అధికారంలో ఉన్నప్పుడు పార్టీ వీడడం అంటే ఎంత బాధ ఉంటే వేడుతమో తెలుసుకోవాలని అన్నారు..జీవన్ రెడ్డి వెంట ఉండి సైనికులుగా పోరాటం చేస్తాం..జగిత్యాల పోరాటాల గడ్డ.. ఎక్కడి నుండి మరో జైత్ర యాత్ర పోరాటం చేస్తాం అన్నారు జీవన్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన జీవన్ రెడ్డిని అవమాన పరుస్తూ, పార్టీ నుండి వెళ్ళిపోయేలా చేసిన వారికి అదే గతి పడుతుంది..40 ఏళ్ల అనుబంధాన్ని తెగ్గిసిన వారికి అదే గతి పడుతుంది..కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభం అయింది అన్నారు జీవన్ రెడ్డి వెంటే ఉంటాం..జీవన్ రెడ్డి ఎక్కడ ఉంటే మేము అక్కడే ఉంటాం.పదవులు కాదు.. ఆత్మ గౌరవమే ముఖ్యం..జీవన్ రెడ్డి పార్టీని వీడి పోవడం పై కన్నీరు పెట్టుకున్నారు.కార్యకర్తల కళకళ తలుగుతది.కాంగ్రెస్ పతనం జగిత్యాల నుండే ప్రారంభం అవుతుంది.కాంగ్రెస్ పార్టీ నీ కుటుంబంగా భావించినం...ఓపిక నశించి.. పార్టీ వీడాల్సి వస్తుంది అన్నారు జగిత్యాల జిల్లా మండల అధ్యక్షులుఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఉప సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, జిల్లా ఫిషరీస్ అధ్యక్షుడు, మండల అధ్యక్షులు, వందలాది మంది కార్యకర్తలు, సర్పంచులు, కౌన్సిలర్లు, బతికేపల్లి సర్పంచ్, మండల మాజీ అధ్యక్షులు, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు.బీర్పూర్ మాజీ ఎంపీ పీ, యూత్ కాంగ్రెస్ స్టేట్ జెనరల్ సెక్రటరీ పదవితోపాటు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.యూత్ కాంగ్రెస్ జగిత్యాల్ అసెంబ్లీ నియోజక వర్గం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జగిత్యాల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవికి, రాజీనామా.రాష్ట్ర మహిళా కార్యదర్శి రాజీనామా చేశారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.ఈ సమావేశంలో వివిధ నియోజకవర్గాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు , ప్రజా ప్రతినిధులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రామగుండం కార్పొరేషన్‌లో
# అంకెలే తప్ప.. అభివృద్ధి ఎక్కడ?

**అంచనాలకే పరిమితమైన రూ. 248 కోట్ల బడ్జెట్**

**జీతాలు, కరెంట్ బిల్లులకే చాలని ఆదాయం..**

**పన్నుల భారానికి సిద్ధమవుతున్న పాలకవర్గం**

**రెండేళ్లుగా పనులు కాగితాలకే పరిమితం విపక్షాల విమర్శ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగరపాలక సంస్థలో బుధవారం జరిగిన బడ్జెట్ మరియు సాధారణ సమావేశం కేవలం అంకెల గారడీగా మిగిలిపోయింది. మేయర్ మహంకాళి స్వామి ప్రవేశపెట్టిన రూ. 248.66 కోట్ల బడ్జెట్ వాస్తవ పరిస్థితికి దూరంగా ఉందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగరంలో కనీస సౌకర్యాల కల్పనలో విఫలమైన పాలకవర్గం, ఆదాయం పెంపు పేరుతో సామాన్యులపై పన్నుల భారం మోపేందుకు సిద్ధమవ్వడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

### ఆదాయం లేక.. అప్పుల బాధతో!

వంద శాతం పన్నులు వసూలు చేసినా కనీసం సిబ్బంది జీతాలకు, కరెంట్ బిల్లులకే ఆదాయం సరిపోవడం లేదని మేయర్ స్వయంగా అంగీకరించడం కార్పొరేషన్ దయనీయ స్థితికి అద్దం పడుతోంది. దీనిని సాకుగా చూపి ప్రతి ఇంటినీ మళ్లీ కొలతలు తీయడం, అదనపు పన్నులు విధించాలని చూడటంపై ప్రజలు మండిపడుతున్నారు. నిధుల కొరత లేదని ఒకపక్క చెబుతూనే, మరోపక్క ఆదాయం లేదని వాపోవడం పాలకవర్గ వైఫల్యమేనని కార్పొరేటర్లు ఎత్తిచూపారు.

### పాతవారికే పట్టం.. కొత్త పనులెప్పుడు?

సాధారణ సమావేశంలో తీసుకున్న ఎనిమిది తీర్మానాలు కూడా కేవలం అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పొడిగింపు, వాహనాల అద్దె చెల్లింపులకే పరిమితమయ్యాయి. 121 మంది కార్యాలయ సిబ్బంది, 448 మంది పారిశుద్ధ్య కార్మికుల కాలపరిమితిని పొడిగించినా, నగరంలో పారిశుద్ధం మెరుగుపడటం లేదన్న విమర్శలు ఉన్నాయి. అధికారుల విలాసాల కోసం 14 అద్దె వాహనాలకు నెలకు రూ. 33,000 చొప్పున భారీగా ఖర్చు చేయడంపై కౌన్సిల్‌లో చర్చ జరిగింది. రూ. 560 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో గుంతల రోడ్లు, అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీలు మేయర్ వాదనను తప్పుబడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కంటే ఎక్కువ నిధులు వచ్చాయని చెబుతున్నా, ఆ ప్రగతి ఎక్కడ ఉందో చూపాలని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి.

### స్టడీ టూర్ల పేరుతో విలాసాలు?

నగరంలోని సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టి, ఇతర నగరాల్లోని విధానాలను అధ్యయనం చేయడానికి ఖస్టడీ టూర్‌ఖ ఏర్పాటు చేయాలని కొందరు కార్పొరేటర్లు కోరడం చర్చనీయాంశమైంది. నగరం మురికి కూపంగా మారుతుంటే, పర్యటనల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేయడమేంటని పలువురు కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం ఎమ్మెల్యే, మంత్రుల పేర్లు చెబుతూ కాలయాపన చేయడం తప్ప, రామగుండం ముఖచిత్రం మార్చడంలో పాలకవర్గం విఫలమైందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి...



# వివక్ష ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగాల్సిందే

సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు

డా. మార్షల్ దుర్గం నగేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



దేశంలో తరతరాలుగా కొనసాగుతున్న కుల వివక్ష అంతం కానంత వరకు రిజర్వేషన్లపై మాట్లాడే నైతిక హక్కు ఎవరికీ లేదని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రిజర్వేషన్లు ఎన్ని తరాలు ఉండాలంటూ ప్రశ్నించే మేధావులు మరియు పాలకులు, మరి కుల వివక్ష ఎన్ని తరాలు కొనసాగుతుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఇచ్చిందే సామాజిక వివక్ష ఆధారంగానని, ఆ వివక్ష నేటికీ తొలగిపోలేదని ఆయన గుర్తు చేశారు. జనాభాలో కేవలం 5 శాతం లోపు ఉన్న అగ్రవర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు 50 శాతం నిబంధన గుర్తుకురాని కోర్టులకు, బీసీలకు 42 శాతం కోటా అంటే మాత్రం స్టేలు ఇస్తూ అడ్డుకోవడం వెనుక ఉన్న ఆంతర్యం రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని ఆయన విమర్శించారు. దళిత క్రైస్తవుల అంశంపై స్పందిస్తూ, ఒక వ్యక్తి మతం మారినంత మాత్రాన సమాజం అతన్ని చూసే కోణం మారుతుందా అని నగేష్ ప్రశ్నించారు. దళితులు వేరే మతాచారాలు పాటిస్తే రిజర్వేషన్లు వర్తించవని చెప్పడం వారిని బానిసలుగా ఉంచాలనే కుట్రలో భాగమేనని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 15కు అవమానమని దుయ్యబట్టారు. ఇటీవల కుందాలపల్లిలో జరిగిన అమానుష ఘటనను ప్రస్తావిస్తూ, శవయాత్రను అడ్డుకున్నది పదుల సంఖ్యలో ఉన్నప్పటికీ కేవలం 10 మందిపైనే కేసులు నమోదు చేయడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. నేటికీ తాగే నీళ్ల కోసం, గౌరవప్రదమైన అంత్యక్రియల కోసం దళితులు పోరాడాల్సి రావడం దేశానికే సిగ్గుచేటన్నారు. ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా దళితుల ఆవేదనను చిత్తశుద్ధితో పట్టించుకోవడం లేదని, అన్ని పార్టీలకు జెండాలు మోసేది దళిత బహుజనులేనని, కానీ అధికారం దగ్గరకు వచ్చేసరికి వారి గొంతు నొక్కేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా దళిత, బహుజన సమాజం మేల్కొని తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## వేములవాడ ప్రజలను చల్లంగా చూడాలి

– హనుమాన్ దీక్షాపరులకు సేవ చేయడం నాకు దేవుడిచ్చిన వరం

– బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ ప్రజలను చల్లంగా చూడాలని ఆంజనేయ స్వామి బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు వేడుకున్నారు. వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం శ్రీ జోడి ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ నరసింహ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, పూజారులు స్వామివారి తీర్థప్రాదాలను అందజేసి, ఆశీర్వచనం అందించారు.



అనంతరం హనుమాన్ దీక్షా స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని ఆయన ఏర్పాటు చేశారు. స్వయంగా స్వాము లకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, చంద్రగిరి సర్పంచ్ ముత్త సంజన మహేష్, ఈర్నాల రాజు, నాయిని రవి, నాగారం బాలరాజు, సీనియర్ నాయకులు ఆర్‌సి రావు, రామతీర్థపు రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, సిరిగిరి చందు, వాసాల శ్రీనివాస్, నీలం శేఖర్, సుంక పాక రాజు, నరాల దేవేందర్, రంగు రాములు, పబ్బ మహేష్, పోతు అనిల్ కుమార్, సాయి, సందీప్, మధు, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, సర్పంచ్ మల్లేశం, నాయకులు బొల్లారం తిరుపతి, ఆరే మహేందర్, శివ తేజ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రేవెల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి చోరీ చేశారని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు వివరాల్లోకి వెళితే...ఇరుగు రాళ్ల సరీన్ కుమార్ నాలుగు రోజుల క్రిందట మహారా ష్ట్రలోని చంద్రాపూర్‌కు బంధు వులు చనిపోతే తన ఇంటికి తాళం వేసి వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు పోలీసులు క్లూస్ టీం సహాయంతో ఫింగర్ ప్రింట్స్ సేకరించారు. సరీన్ కుమార్ ఇంట్లో అర తులం బంగారం చోరీకి గురైనట్లు తెలిపారు. అలాగే తన ఇంటి పక్కన ఉన్న రేకుల లక్ష్మారెడ్డి ఇంట్లో కూడా దొంగతనం చేశారని తెలిపారు. రేకుల లక్ష్మారెడ్డి ఖమ్మం జిల్లాలో ఉన్న తన చిన్న కూతురు దగ్గరికి వెళ్లడం వలన వాళ్ళింట్లో పోయిన వస్తువుల విలువ తెలియాల్సి ఉంది అని పేర్కొన్నారు. ప్రస్తుతం సరైన కుమార్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ రెడ్డి తెలిపారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత : కేసు నమోదు

వీణ వంక, ప్రభాత వార్త:



వీణ వంక మండలం కోర్కల్ మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ల యజమానులు సంపంగి రాములు, పెరిమళ్ళ రాజయ్య, సంతోష్‌లు ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తుండగా రామకృష్ణాపూర్ గ్రామం వద్ద, అదే విధంగా మానకొండూరు మండలం వేగూరు పల్లి వాగు నుండి అదే గ్రామానికి ఇట్టవేన శ్రీనివాసు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా మండలములోని మామిడాల పల్లి గ్రామం వద్ద పట్టుకొని, పై నాలుగు ట్రాక్టర్ల ను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాను ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి బుధవారం తెలిపారు.

## రాములోరి కళ్యాణానికి భారీ ఏర్పాట్లు

– పార్కింగ్ ప్రాంగణాన్ని పరిశీలించిన ఈవో

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 27న జరుగనున్న శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణోత్సవానికి ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం ఆలయ ఈవో ఎల్.రమాదేవి పార్కింగ్ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఏర్పాట్లను పరిశీలించారు. కళ్యాణం జరుగనున్న వేదిక, చలవ పందిళ్లు, ఎల్‌సీడీ స్క్రీన్లు, విద్యుత్ దీపాల ఏర్పాట్లు, అన్నప్రసాదం పంపిణీ చేసే ప్రదేశం, కళ్యాణం అనంతరం ఒడి బియ్యం సమర్పించి, దర్శనానికి వెళ్లే మార్గం వంటి ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే భక్తులు వేదిక ముందు కూర్చునేలా ఏర్పాటు చేసిన సెక్టార్లు, తాగునీటి సదుపాయం, శానిటేషన్, బారికేడ్లు, ప్రవేశ ద్వారా, తాత్కలిక మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. కళ్యాణోత్సవానికి చేసిన ఏర్పాట్లపై భక్తులతో మాట్లాడి, ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలన ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హై కింగ్ రెస్టారెంట్ లో తనిఖీలు కల్తీ ఆహారం పట్టివేత

జరిమానా విధించి ,నోటీసులు జారీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనిలోని హైకింగ్ రెస్టారెంట్ లోఆహార భద్రతా అధికారుల తనిఖీల్లో తీవ్ర ఉల్లంఘనలు వెలుగుచూశాయి. ఈ విషయాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ అరవింద్ రెడ్డి బుధవారం వెల్లడించారు. భోజనశాల వంటగది, పరిసర ప్రాంతాలు అత్యంత అపరిశుభ్రంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పిండి పదార్థాలలో బొద్దింకలు కనిపించడంతో 35 కిలోల గోధుమ పిండి, 10 కిలోల మైదా పిండిని అక్కడికక్కడే పారవేశారు. అలాగే నిల్వ ఉంచిన మాంసం, గడువు ముగిసిన పెరుగు, తందూరి చికెన్, పచ్చి చికెన్ కాలేయాన్ని స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. కట్ చేసి బహిరంగంగా ఉంచిన సలాడ్లను నిబంధనలకు విరుద్ధంగా గుర్తించి పారవేశారు. ఆహార తయారీలో నిషేధిత రంగులు వినియోగిస్తున్నట్లు గుర్తించి వాటిని తొలగించాలని ఆదేశించారు. ఆహార భద్రతా చట్టం-2006, అనుమతి నిబంధనలు-2011లను ఉల్లంఘించినందుకు రెస్టారెంట్ పై యజమానులపై విచారణ కేసు నమోదు చేసి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:

ఎలాంటి అనుమతులు లేకుండా మూలవాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న డ్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కమ్మరిపేట తండ గ్రామానికి చెందిన మా లోతు రామ్ రెడ్డి మంగళవారం రాత్రి ట్రాక్టర్ టీఎస్23 టి 9818 లో ఎలాంటి అనుమతులు లేకుండా మూలవాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించమన్నారు. కేసు నమోదు చేశామని ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి వివరించారు.

## మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవికి శోభారాణి రాజీనామా



**జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త:** మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తాటిపర్తి శోభారాణి రాజీనామా చేశారు. బుధవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజీనామా చేయగా మీవేంటే మేమంటూ శోభారాణి రాజీనామా చేస్తున్నామంటూ ప్రకటించారు. శోభారాణి 1995 లో జగిత్యాల జిల్లా పెగడపల్లి జెడ్పిటిసి గా పనిచేసి గ్రామ గ్రామాన వాటర్ ట్యాంకులు నిర్మంచి మంచినీటి కొరత తీర్చారు. 2019 లో పెగడపల్లి మండలం బతికేపల్లి సర్పంచ్ గా ఎన్నికై గ్రామభివృద్ధికి పాటు పడ్డారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహిళా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే ఎక్కువ చేయించి, శోభారాణి పార్టీ పటిష్టతకు పాటుపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో అంకితభావంతో పనిచేసిన శోభారాణి నేడు రాజీనామా చేసి కాంగ్రెస్ తో అనుబంధాన్ని తెంచివేసుకున్నారు.

## జగిత్యాలలో నకిలీ మానవ హక్కుల కౌన్సిల్ గుట్టురట్టు

ప్రభుత్వ ముసుగులో మోసాలకు తెరలేపిన ముగ్గురిపై కేసు నమోదు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

పభుత్వ అధికారిక సంస్థను పోలిన పేరుతో ప్రజలను నమ్మించి, తప్పుదారి పట్టిస్తున్న ఒక నకిలీ స్వచ్ఛంద సంస్థ ఉదంతాన్ని జగిత్యాల పోలీసులు బయటపెట్టారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పేరుతో ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసి, అది ప్రభుత్వ అనుబంధ సంస్థగా భ్రమ కలిగిస్తున్న ముగ్గురు వ్యక్తులపై జగిత్యాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అనే పేరుతో ఒక ట్రస్ట్ నమోదైంది. ఈ పేరు కేంద్ర ప్రభుత్వ చట్టబద్ధ సంస్థ అయన ననేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ను పోలి ఉండటంతో, సామాన్య ప్రజలు ఇది ప్రభుత్వ సంస్థేనని నమ్మే అవకాశం ఉందని పోలీసులు గుర్తించారు. ఇలాంటి పేర్లను వాడుతూ అధికారిక హోదా ఉన్నట్లు చలామణి అవ్వడం, విరాళాలు సేకరించడం చట్టరీత్యా నేరమని పోలీసులు స్పష్టం చేశారు. జగిత్యాల టౌన్ ఎస్.ఐ కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రాథమిక విచారణ చేపట్టిన పోలీసులు, ఈ సంస్థ ద్వారా ప్రజలను మోసం చేసే ఆస్కారం ఉందని నిర్ధారించారు. టౌన్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్, ఎస్.ఐ.ఎన్. సదాకర్ తెలిపిన వివరాల ప్రకారం ఈ వ్యవహారంలో ప్రధాన సూత్రధారులైన, ఆయిల్ లేని శ్రీనివాసరావు, నక్క గంగారం చిన్నాపూర్, బుగ్గారం మండలంగొల్లపల్లి మండలానికి చెందిన గాలి పెల్లి గంగా ప్రసాద్‌లపై కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా అధికారిక సంస్థల పేర్లను పోలిన పేర్లు వాడటం శిక్షార్హమని పోలీసులు హెచ్చరించారు. ఏదైనా స్వచ్ఛంద సంస్థలో చేరే ముందు లేదా ఆర్థిక సహాయం చేసే ముందు వాటి చట్టబద్ధతను సరిచూసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

## పశువులకు గాలి కుంటి టీకాలు.

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో బుధవారం పశువులకి గాలి కుంటి వ్యాధుల నివారణ కోసం పశువులకు ఇంజక్షన్స్ వేసిన గ్రామ సర్పంచ్ పిట్టల రవికుమార్ ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ అవినాష్ గోపాలమిత్ర మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర బడ్జెట్ లో యువతకు అన్యాయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఆర్థిక చేయుతనిచ్చేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని వెంటనే అమలుచేయాలని బిఆర్ఎస్ యువజన నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో యువతకు అన్యాయం చేసిందని ఆరోపించారు. గత సంవత్సరం పెట్టిన 6000 వేల కోట్లు ఏ ఒక్క యువతకు ఈ పథకం అమలు కాలేదని ఆరోపించారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొట్ట సురేందర్, కొక్కెర మహేష్, బిఆర్ఎస్ పార్టీ యూత్ పట్టణ,మండల అధ్యక్షులు జాల వినోద్, నత్తి రాజ్ కుమార్ నాయకులు ఎలుగురి కిరణ్, టేకుల నరేష్, ఆర్బాజ్, పొట్ట ప్రేమ్ కుమార్, వినోద్, మ్యాకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన చొప్పరి లక్షి ్మ జయ కృష్ణ ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణం పూర్తయిన సందర్భంగా బుధవారం ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం నిర్వహించారు. ఈ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేపట్టిన చొప్పరి లక్షి ్మ జయకృష్ణ లకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేసే పార్టీ అన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందని, ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణాలు చేపట్టుకొని సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. ఇంకా ఎవరైనా అర్హులు రానివారు ఉంటే వారికి కూడా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్, స్థానిక నాయకులు ముక్కెర లింబాద్రి,గుగ్గిల సురేష్ గౌడ్, గోపు సురేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 22వ వార్డును సందర్శించిన మున్సిపల్ చైర్మన్ వసంత

గంగాధర్ కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని 22వ వార్డులో కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వార్డు సమస్యలను ఆ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ టేకుల శిరీషనరేష్లను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని అన్ని రోడ్లను మురికి కాలువల పరిస్థితిని గమనించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. హనుమాన్ దేవాలయం వద్ద గల ట్రాన్స్ఫర్మర్ గుడికి ప్రమాదకరంగా ఉన్నదని, అట్టి ట్రాన్స్ఫర్మర్ను తొలగించి మరొక సురక్షి త ప్రదేశంలో వేయించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించినారు.బిలాల్ మస్జిద్ వద్ద కల్వర్టు కట్టాలని కోరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తమ వార్డుకు వచ్చి సమస్యల ను అడిగి తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ వసంత గంగాధర్ లను కౌన్సిలర్

## ఘనంగా గంగమ్మ తల్లి బోనాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో బుధవారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి బోనాల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బోనాలు నెత్తిన పెట్టుకొని గ్రామ వీధుల గుండా ర్యాలీగా బయలుదేరి అమ్మవారికి నైవేద్యంగా బోనాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ బోనాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని బోనం ఎత్తుకొని అమ్మవారికి బోనాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ గంగమ్మ తల్లి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మగ్రిపల్లి జనార్ధన్, నేమిళ్ల రామ్మోహన్, పల్లికొండ లక్ష్మీ ్మనారాయణ, తోకల అక్షేయ్, మేకల శ్రీనివాస్, అల్లెపు గంగాధర్, బోధనపు కిరణ్, దొమ్మాటి తిరుపతి గౌడ్, ఐలేని జగదీశ్వర్, సోహెల్, గంగపుత్రులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బడ్జెట్ లో విద్యారంగానికి అరకొర నిధుల పట్ల నిరసన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

2026, 27 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ పట్టణంలోని కొత్త బస్టాండ్ వధ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న జరిగినటువంటి బడ్జెట్ సమావేశాలలో అంకెల గారడితో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. అసెంబ్లీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రూ.3,24,234 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని, బడ్జెట్ లో విద్యారంగానికి 26,734 కోట్లు కేటాయించడం అనేది కేవలం 7.9!! నిధులు మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు అని ఆరోపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల హామీలు ఊహ కందలేనంత ఎత్తుగడలతో విద్యార్థులను నిరుద్యోగులను మభ్యపెట్టి విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పనికి కేవలం పేపర్ల ప్రకటనలకే పరిమితం అయిపోయిందని తెలిపారు. అధికారం వచ్చిన తర్వాత గత ప్రభుత్వం వలె విద్యారంగాన్ని పూర్తిగా తుంగలో తొక్కేస్తూ ఫీజురియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా పేద బడుగు, బలహీన, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు లను గాలికి వదిలేసి అన్యాయం చేస్తుందని అన్నారు. గురుకుల పరిస్థితి మరి అధ్వాన్నంగా తయారైందని మధ్యాహ్న భోజన పథకంలో అనేక రకాల అవకతవకలు జరుగుతున్నాయని, తద్వారా పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మహదేవ్, అభిషేక్, అభిరాం, తరుణ్, శివ, వికాస్, రోహిత్, రోహిత్ , మనీ తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

కథలాపూర్ ప్రభాతవార్త



కథలాపూర్ మండలం సీరికొండ గ్రామంలో బుధవారం రోజున శ్రీ మహాదేవ స్వామి శివాలయం లో శివపార్వతుల కల్యాణం వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో పార్వతీ, పరమేశ్వరులను వస్త్రాలు, ముత్యాలు, ఆభరణాలు, వివిధ రకాల పూలతో దివ్యమనోహరంగా అలంకరించారు. శివపార్వతుల కల్యాణ వస్త్రాలను వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాలతో గ్రామ వీధుల్లో ఊరేగించిన అర్చకులు ఆలయంలో అధిష్ఠింపజేశారు. సకల విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడికి తొలిపూజలతో అర్చకులు కళ్యాణ కార్యక్రమం ప్రారంభించారు. నూతన వధూవరులు శివ పార్వతులకు కల్యాణ వస్త్రాలు అందజేశారు. పరమేశ్వరుడికి యజ్ఞోపవీతధారణ పర్వాలు జరిపిన అర్చకులు జీలకర్రబెల్లం, కన్యాదానతంతు నిర్వహించారు. నిర్ణయించిన సుముహూర్తంలో అమ్మవారి మెడలో పరమేశ్వరుడు మాంగల్యధారణ చేశారు. స్వామి, అమ్మవార్ల శిరస్సులపై ముత్యాల తలంబ్రాలను అర్చకులు,గ్రామ పెద్దలు వేదోక్త పఠనాల నడుమ అలంకరింపజేసే ఆధ్యాత్మిక ఘట్టాలు భక్తుల జయజయ ధ్వానాల నడుమ వైభవంగా కొనసాగాయి. అనంతరం నిర్వాహకులు ప్రతి ఒక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముదాం రవి,ఉప సర్పంచ్ చిట్ కూరి మల్లయ్య, సోమ సూత్రం విశ్వనాథం, అల్లే రాందాస్, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

**- రూ. 22 వేల ఆర్థిక సాయం అందజేత**

భీమారం, ప్రభాతవార్త:



మానవత్వం ఇంకా బతికే ఉందని, ఆపదలో ఉన్న ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడంలో తాము ఎప్పుడూ ముందుం టామని నిరూపించారు భీమారం మండలం, మన్నెగూడెం గ్రామానికి చెందిన 199495 పదవ తరగతి పూర్వ విద్యార్థులు. మన్నెగూడెం గ్రామానికి చెందిన పిస్కా లక్షి ్మ (భర్త ప్రసాద్) గత కొంతకాలంగా బ్రెస్ట్ క్యాన్సర్తో పోరాడుతోంది. నిరుపేద కుటుంబం కావడంతో చికిత్స భారమై ఇబ్బందులు పడుతున్న క్రమంలో, ఇటీవల దాతల సహకారంతో ఆమెకు ఆపరేషన్ పూర్తయింది. అయితే, ఆపరేషన్ తదుపరి చికిత్సలో భాగంగా అత్యంత కీలకమైన రేడియో థెరపీ కోసం వరంగల్ వెళ్ళడానికి కూడా పైసా లేని దీన స్థితిలో ఆ కుటుంబం కొట్టుమిట్టాడుతోంది. లక్షి ్మ పడుతున్న బాధను చూసి చలించిన గ్రామానికి చెందిన (1994 95 టెన్త్ బ్యాచ్ సభ్యులు) మానవత్వంతో స్పందించారు. బుధవారం నాడు వారంతా కలిసి తలా కొంత నగదును జమ చేసి, మొత్తం రూ. 22,000/ ఆర్థిక సహాయాన్ని లక్షి ్మకి అందజేశారు. ఈ సందర్భంగా పాత విద్యార్థులు మాట్లాడుతూ "మన చిన్న సహాయం ఒక ప్రాణాన్ని నిలబెట్టడమే కాకుండా, ఒక కుటుంబానికి కొండంత అండగా మారుతుంది. లక్షి ్మ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. శక్తి ఉన్న ప్రతి ఒక్కరూ, దాతలు ముందుకు వచ్చి ఆమెకు తోచిన సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు. తమ కష్టకాలంలో అండగా నిలిచిన వారికి లక్షి ్మ భర్త ప్రసాద్ నిండు హృదయంతో కృతజ్ఞతలు తెలిపారు. మహేష్, మల్లారెడ్డి, తిరుమల్, కోడెం నడిపి, శ్రీధర్, శంకర్ (ఎల్ఐసీ), శంకర్, గౌరి భూమయ్య, రాజేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 25, ప్రభాతవార్త**



జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, బెల్లంపల్లి సబ్‌కలెక్టర్ మనోజ్, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు, ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసులు, పరిష్కారం, బాధితులకు న్యాయం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న ఎస్.సి., ఎస్.టి. సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్. సి., ఎస్. టి. అభివృద్ధి, కేసులు, ఎన్ ఫోర్స్ మెంటు అమలు అంశాలపై తీసుకుంటున్న చర్యలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎస్.సి., ఎస్.టి. లకు ప్రాధాన్య తఇవ్వడం జరుగుతుందని, ఇండ్లు నిర్మించుకోలేని వారికి గుత్తేదారుల సమన్వయంతో ఇల్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రులు తదితర సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రగతికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. దండేపల్లిలోని పి వి టి జి, తాండూర్ లో ఎస్.టి. వసతి గృహాల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, గురుకులాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో అందరికీ అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో తప్పుడు కేసులు నమోదు చేసిన వాటి వివరాలను స్పష్టంగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో ఫిర్యాదుదారులు చేసిన ఫిర్యాదులో వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే సమగ్ర విచారణ జరిపి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2023 డిసెంబర్ వరకు నమోదైన కేసులలో బాధితులకు గత సంవత్సరం 1 కోటి 34 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దమ్మ నారాయణ, చిలుక రాజనర్సు, బెక్కం రాజారావు, దుర్గం ఎల్లయ్య, పెద్ది రాజన్న, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, ఎ.టి.డి.ఓ. సురేష్, కలెక్టరేట్ బి విభాగం పర్యవేక్షకులు మధుసూదన్, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని మహిళా సమాఖ్యల కొరకు చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలి

## పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమారఅన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని బస్ స్టాండ్ జంక్షన్ వద్ద 'అరైవ్‌అలైవ' ఫేజ్3లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరారు. ఆటో డ్రైవర్లు, బైక్ రైడర్లు మరియు పాదచారులకు రోడ్డు నియమాలపై వివరంగా సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని, మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దని, అధిక వేగం ప్రమాదకరమని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటిస్తూ, జీబ్రా క్రాసింగ్‌ల వద్ద పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ రాజవర్ధన్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యురాలిగా శైలజ ఎన్నిక

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



గోదావరిఖని బార్ అసోసియేషన్ సభ్యురాలు, మాజీ అధ్యక్షురాలు ,న్యాయవాది చందాల శైలజ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యురాలుగా ఎన్నికయ్యారు. జనవరి 30 న 23 మంది సభ్యుల ఎన్నిక కోసం 203 మంది న్యాయవాదులు రాష్ట్ర వ్యాప్తంగా పోటీ పడగ మహిళా విభాగం నుంచి రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం నిలిచి సభ్యురాలుగా ఎన్నికయ్యారు.5 ఏండ్ల పాటు ఆమె ఈ పదవిలో కొనసాగ నున్నారు .శైలజ అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐలు)మహిళా విభాగపు కన్వీనర్ గా ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.తన ఎన్నికకు సహకరించిన న్యాయవాదులకు,ఖని బార్ అసోసియేషన్ సభ్యులకు ,ఐలు సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్ జిల్లాల నుంచి బార్ కౌన్సిల్ గా ఎంపికైన వారిలో శైలజ ఒక్కరే ఎన్నిక కావటం విశేషం.

# ఈనెల 30న అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నికలు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

రానున్న ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఈనెల 30న స్థానిక వైశ్య భవన్‌లో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు అంబేద్కర్ సంఘం నాయకులు తెలిపారు.బుధవారం జరిగిన సమావేశంలో ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలతో పాటు జగజీవన్ రామ్, జ్యోతిరావు పూలే జయంతులను కూడా ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.ఈ నేపథ్యంలో ఈనెల 30న నిర్వహించే సమావేశానికి ఎస్సీ, ఎస్టీ మాల, మాదిగ ఉపకులాల ప్రజలు, ముస్లిం మైనార్టీ నాయకులు, యువకులు, అంబేద్కర్ అభిమానులు, ప్రజాప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.అదే రోజు జయంతి ఉత్సవ కమిటీ ఎన్నికలతో పాటు కార్యక్రమాల నిర్వహణపై చర్చించనున్నట్లు తెలిపారు. అందరూ తప్పనిసరిగా హాజరై సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్, 11వ వార్డు కౌన్సిలర్ కలువల శంకరమ్మ, 8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు న్యాతరి ప్రభాకర్, సంకెనపల్లి లక్ష్మణ్, న్యాతరి శ్రీనివాస్, ఆరేపల్లి ఇలయ్య, చిలుక రాజేశం, మంథని రమేష్, ఆరేపల్లి రాహుల్, ఆరేపల్లి రాకేష్, ఆరేపల్లి రత్నం, తిప్పారపు దయాకర్, న్యాతరి శంకర్, చిలుముల ప్రదీప్, న్యాతరి దేవేందర్, అర్నకొండ నరసయ్య, రుద్రారపు కనుకయ్య, రుద్రారపు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# నవోదయలో అడుగుపెట్టిన సుద్దాల రిష్వంత్

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**



వేములవాడ రూరల్ మండలంలోని ఎంపిపిఎస్ హనమజిపేట స్కూల్లో చదువుతున్న బొల్లారం గ్రామానికి చెందిన సుద్దాల రిష్వంత్ ప్రతిభ, కృషి ఉంటే ఎలాంటి లక్ష్యాన్ని అయిన సాదించవచ్చు అని నిరూపిస్తూ నవోదయలో సీటు దక్కించుకున్నాడు. గ్రామీన ప్రాంతానికి చెందిన విద్యార్థి సాదారణ పరిస్థితులలో కస్టపడి చదివి ఈ విజయాన్ని అందు కున్నాడు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో రోజు క్రమశి క్షణగా చదువుతూ పరీక్షకు సిద్దమయ్యాడు. నవోదయ విధ్యాలయాలు ఉచిత విధ్య , వసతి ,నాణ్యమైన బోధన అందించే ప్రసిద్ద పాఠశాలలు కావడంతో ఈ సీటు సాదించడం విద్యార్థి బావిష్యత్తు కు కిలంగా మారింది. ఈ కార్యక్రమంలో సుద్దాల రిష్వంత్ ను మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ కిషన్ మరియు హనమజిపేట గ్రామ సర్పంచ్ జంకె మధు మరియు పాఠశాల హెడ్ మాస్టర్ జగన్నాథ చారి , ఉపసర్పంచ్ శంకరవ్వ మరియు వార్డ్ మెంబర్లు గణంగా సన్మానం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

## ఎస్సై రమేష్

**ఓదెల,ప్రభాతవార్త:**



అరైవ్ అలైవ్" థర్డ్ ఫేస్‌లో భాగంగా వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం గోపరపల్లి గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పలు సూచనలు చేశారు మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల డ్రైవింగ్, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఇలాంటి చర్యలతో ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని ఎస్సై రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ ఎస్సీ యువత స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాల కింద వార్షిక ప్రణాళిక దరఖాస్తులను ఏప్రిల్ 2 లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 వార్షిక ప్రణాళికలో భాగంగా జిల్లాకు 4 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో 228 యూనిట్లను ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు. ఇందులో 90 శాతం సబ్సిడీతో 100 ఎలక్ట్రిక్ టూ వీలర్ వాహనాలు, 70 శాతం సబ్సిడీతో 71 ఎలక్ట్రిక్ త్రీ వీలర్ వాహనాలు, సోలార్ పంపు కంట్రోల్ సెట్లు, పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ మరియు ఉద్యానవన పథకాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.



వ్యవసాయేతర పథకాలకు 21 నుండి 50 ఏళ్లు, వ్యవసాయ పథకాలకు 21 నుండి 60 ఏళ్ల వయసు ఉండాలని సూచించారు. దరఖాస్తుదారులు ఆధార్, రేషన్ కార్డు, కుల మరియు ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు రవాణా పథకాలకు డ్రైవింగ్ లైసెన్స్, సోలార్ పంపుల కోసం కనీసం రెండెకరాల భూమి పాసు పుస్తకం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం లక్షన్నర, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఏప్రిల్ 2 లోగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఘనంగా ఆర్టీసీ హనుమాన్ విగ్రహ పున ప్రతిష్టాపన

హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో పారాయణం

పాల్గొన్న బిజెపి నేత సురభి నవీన్

బందోబస్తు చేపట్టిన మెట్ పల్లి పోలీసులు







**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి పట్టణంలోని ఆర్టీసీ ఇన్ గేటు సమీపంలో గతంలో హనుమాన్ మందిరం ఉంది. రోడ్డుకు దగ్గరలో ఉందని హనుమాన్ మాల ధారణ స్వాములు సుమారు 200 మంది బుధవారం హనుమాన్ పారాయణం పఠించి వేదమంత్రాలు, పూజలు చేసి పాత స్థలంలో ఉన్న హనుమాన్ విగ్రహాన్ని లోపలికి జరిపి హనుమాన్ విగ్రహానికి పున ప్రతిష్టాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ హాజరయ్యారు. ఆయనతోపాటు బిజెపి కౌన్సిలర్లు బజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్, హనుమాన్ మాల ధారణ స్వాములు సుమారు 200 మంది పాల్గొని హనుమాన్ పారాయణం పఠించి హనుమాన్ విగ్రహాన్ని లోపలకు జరిపి పున ప్రతిష్టాపన జరిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆర్టీసీ డిఎం ఫిర్యాదు మేరకు మెట్పల్లి సిఐ అనిల్ ఆధ్వర్యంలో కోరుట్ల సీఐ సురేష్, కోరుట్ల ఎస్సై చిరంజీవి, మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ లు బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, దోమకొండ రమేష్, కౌన్సిలర్లు, బీజేవైఎం నేతలు, బజరంగ్ దళ్ సభ్యులు, ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు వినతి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా కేంద్రంలోని మార్క్ఫెడ్ కార్యాలయంలోఎక్స్ క్యూటివ్ ఆఫీసర్ చెక్కిళ్ల శ్రీనివాస్ కి బుధవారం ఆయా గ్రామాల సర్పంచ్ లు వినతి పత్రం అందచేశారు.జగ్గాసాగర్ లో మొక్కజొన్న కేంద్రం ఏర్పాటు వలన చుట్టూ ప్రక్కన గ్రామాల రైతులకు సౌకర్యంగా ఉంటుందని, కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జగ్గాసాగర్,వెల్లుల్ల,కొండ్రికర్ల సర్పంచ్ లు పుల్ల సాయగౌడ్, గూడూరి తిరుపతి,గంట రాజేశ్వర్,నాయకులు చిలివేరీ విజయ్ గౌడ్,రైతు కమిటీ సభ్యులు డబ్బ రాజారెడ్డి, పిడుగు అంజయ్య,రాజరాపు లింగం,మానలా రాజేష్, మల్లేష్, పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

మెట్ పల్లి కల్చరల్, ప్రభాతవార్త:



మెట్ పల్లి పట్టణంలోని కోదండ రామాలయంలో బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం నిత్య హోమం, బలిహరణం, ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీరామనవమి రోజున జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి మెట్ పల్లి పట్టణానికి చెందిన ఎర్రపూర్ శంకర్ రెడ్డి లక్ష్మీ దంపతులు సీతారామాంజనేయ లక్ష్మణ స్వాముల వారికి వెండి కిరీటాలను సొంతంగా తయారు చేయించి ఆలయ కమిటీ నిర్వాహకులకు విరాళంగా అందజేశారు. అనంతరం వెండి కిరీట దాతకు ఆలయంలో పురోహితులు అర్చన చేసి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తిరునగరి శ్రీనివాస స్వామి, ఆడెపు శివాజీ, జెట్టి లక్ష్మణ్, కుమారస్వామి, పరిమి నరసయ్య, ప్రవీణ్, అశోక్, కృష్ణవేణి, అనురాధ, పురోహితులు, రాఘవాచార్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబుకు 5 రోజుల జైలు శిక్ష

గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** మందు బాబుకు 5 రోజుల జైలు శిక్ష పడిందని గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. వన్ టౌన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 11 మందిని బుధవారం కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన ఒకరికి 5 రోజుల జైలు శిక్ష, 2500 జరిమానాను కోర్టు ఖరారు చేసిందని పేర్కొన్నారు. మిగిలిన 10 మందికి కలిపి 20000 జరిమానా విధించినట్లు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ఒక వేళ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితో జరిమానాతోపాటు శిక్షలు పడుతాయని సీఐ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు.

## జిల్లాకలెక్టర్, జిల్లా ఎస్పీని కలిసిన మున్సిపల్ చైర్మన్ లింబాద్రి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:






మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువాడి నర్సింగరావు తో కలిసి బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అలాగే జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఎస్పీలకు మున్సిపల్ చైర్మన్ పూల మొక్కను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, తదితరులున్నారు.

## గురుకుల విద్యార్థులకు మున్నాభాయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

గురుకుల పాఠశాలకు ఎంపికైన 20మంది

అరవింద విద్యానికేతన్ విద్యార్థులు.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో అరవింద విద్యానికేతన్ కు చెందిన 20మంది విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి,వివిధ పాఠశాలలకు ఎంపికైన వారిని ఆత్మకూరు గ్రామంలో మున్నాభాయ్ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.అలాగే విద్యార్థుల ఎంపికకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించి,సన్మానించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగుల బలరాం మూర్తి మాట్లాడుతూ..గురుకుల పాఠశాల కు ఒకే సారి 5వతరగతి కి 20మంది విద్యార్థులు ఎంపికవడం గర్వంగా ఉందని,వీరి ఎంపికకు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లి తండ్రులు చేసిన కృషి అభినందనీయమని అన్నారు.ఈకార్యక్రమలో మున్నాభాయ్ ఫౌండేషన్ అధ్యక్షులు చౌటుపల్లి మున్నా,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగుల మోనిక,ఉపాధ్యాయులు గడ్డం నరేష్,గాండ్ల పవిత్ర,ఉమ్మడి అరుంధతి, నాయకులు ఏలేటి రాకేష్,మైస రమేష్,బండి నర్సియ్య, మొండి చందు,బట్టు రమేష్,లక్కం గంగాధర్,సంపంగి ఎల్లయ్య, పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

అసిస్టెంట్ సైంటిస్ట్ కనక జ్యోతి

**రామగిరి ప్రభాతవార్త** పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అసిస్టెంట్ సైంటిస్ట్ ఈ. కనక జ్యోతి అన్నారు.99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, రామగుండం వారి ఆధ్వర్యంలో "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్" పై మంథని జేఎన్టీయూ కళాశాలలో ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సైంటిస్ట్ ఇ.కనకజ్యోతి మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే హానికారక ప్రభావాలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు మరియు జీవ వ్యవస్థలకు కలిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి పాటించాల్సిన నియమాలు మరియు ప్రత్యామ్నాయ మార్గాల గురించివివరించారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దాదాపు 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారనీ మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు.

# సిరిసిల్ల వార్త



## సమన్వయంతో డ్రగ్స్ నియంత్రించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

అన్ని శాఖల అధికారులు సమన్వయంతోడ్రగ్స్ ను నియంత్రించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. 14416 ఆన్లైన్ ద్వారా 24 గంటలుటెలీ మానస్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. మానసికంగా ఇబ్బంది పడే వారికి ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు. డ్రగ్స్ , మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ షాప్ లలో తనిఖీ చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన



చికిత్స, కౌన్సిలింగ్ అందించాలని, డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ రజిత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఈఓ శరత్ కుమార్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, వ్యవసాయ, డ్రగ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెంలో పశువులకు టీకాలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామములో పశువులకు బుధవారం గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.గ్రామానికి చెందిన రైతుల పశువులకు దాదాపు 112 టీకాలు వేసి ఆన్లైన్ చేసినట్లు మండల పశు వైద్యాదికారి నిఖిల తెలిపారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ తాటిపెల్లి శంకర్, వార్డు సభ్యుడు బందేల పరుశురాం,తాండ్ర గిరి, పశూ వైద్య సిబ్బంది విజయ్,భాస్కర్ లు పాల్గొన్నారు.

## మృతదేహాన్ని తీసుకెళ్లే అంబులెన్స్ మొరాయింపు

### కన్నీళ్లతో తోసిన కుటుంబ సభ్యులు

### సిరిసిల్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విషాదం

### ప్రైవేట్ వాహనంలో స్వగ్రామానికి తరలింపు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఓ హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లాల్సిన అంబులెన్స్ స్టార్ట్ కాకపోవడంతో, ఆ బాధలో ఉన్న కుటుంబ సభ్యులే ఆ వాహనాన్ని తోయాల్సిన దుస్థితి ఏర్పడింది.

ఎల్లారెడ్డిపేట మండలం బొప్పపూర్ గ్రామానికి చెందిన ఓ కూలీ రెండు రోజుల క్రితం ఆటో బోల్తా పడిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని ఊరికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వ అంబులెన్స్‌ను పిలిపించారు. కానీ, ఆసుపత్రి వద్దకు రాగానే ఆ వాహనం స్టార్ట్



కాలేదు."బండి స్టార్ట్ కావడం లేదు, కాస్త తోయండి" అని డ్రైవర్ కోరడంతో, శోకసంద్రంలో ఉన్న మృతుడి బంధువులు కన్నీళ్లు పెట్టుకుంటూనే అంబులెన్స్‌ను తోశారు. ఎంత ప్రయత్నించినా అది స్టార్ట్ కాలేదు. దీంతో చివరకు చేసేదేమీ లేక, ఆ కుటుంబ సభ్యులు సొంత డబ్బులు పెట్టుకుని ఓ ప్రైవేట్ అంబులెన్స్‌లో మృతదేహాన్ని తమ గ్రామానికి తీసుకెళ్లారు.ఆత్మీయుడిని కోల్పోయిన బాధలో ఉన్నవారికి ఇలాంటి పరిస్థితి ఎదురుకావడం పట్ల అక్కడున్నవారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సమయాల్లో ఆదుకోవాల్సిన అంబులెన్స్ సేవలు ఇంత అధ్వాన్నంగా ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని స్థానికులు విమర్శించారు. ఇకనైనా అధికారులు స్పందించి, చెడిపోయిన వాహనాలకు మరమ్మతులు చేయించి, ప్రత్యామ్నాయ వాహనాలను అందుబాటులో ఉంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని అనంతారం గ్రామంలో గల శ్రీ సీతారాముల శివాంజనేయ దేవస్థానంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ వొల్లల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం నుంచే గణపతి పూజలు,ప్రత్యేక హోమాలు చేశారు.గ్రామానికి చెందిన అనుపురం రంగాచారి,ఎంకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు అనుపురం విశ్వరూప చారి అరుణ,అనుపురం భాస్కరాచారి సురేఖ,అనుపురం షణ్ముఖ చారి అనిత,అనుపురం అశోక చారి వందనలు కలిసి ధ్వజస్తంభాన్ని విరాళంగా అందజేశారు.వేద పండితులు చెరుకు పవన్ శర్మ,శేషం మురళీ మోహన చార్యులు,శ్రీహర్ష,శ్రీచక్ర ఆధ్వర్యంలో ప్రతిష్టాపన కార్యక్రమాలు ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## వ్యవసాయ బావిలో పడి తల్లి కుమారుని ఆత్మహత్య

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంలోని రంగపేట గ్రామానికి చెందిన ఎలవేని రేఖ(25) అనే వివాహిత తన కుమారుడు విఘ్నేష్ (3)తో కలసి తన స్వంత వ్యవసాయ బావిలోదూకి బుధవారం ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.అయితే బావిలో నీరు నిండుగా ఉండటంతో రాత్రి వరకు ఇద్దరి ఆచూకి లభ్యం కాలేదు.స్థానిక ఎస్ ఐ అశోక్ ఘటన స్థలానికి చేరుకొని బయటకు తీసే ప్రయత్నాలు కొనసాగించగా రాత్రి వరకుకుమారుడు విగ్నేష్ మృత దేహం లభ్యమైంది. తల్లి ఆచూకి కోసం గజ ఈతగాళ్లు గాలిస్తున్నారు.ఇల్లంతకుంట లోని కూనవేణి పల్లె భాధితురాలు రేఖ అత్తారిల్లు కాగా,తన భర్త బాబుతో వచ్చిన మనస్పర్థలతో పుట్టిల్లు రంగం పేటలో నివాసముంటున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

## వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండలం టెక్స్‌టైల్ పార్క్ లో శ్రీ అభయాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ అభయాంజనేయ స్వామి విగ్రహాన్నిఅన్నల్ దాస్ అనిల్ కుమార్ లత దంపతులు అందించారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య,జై శ్రీరామ్,జై భజరంగబలి నినాదాలతో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు.ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంతో టెక్స్‌టైల్ పార్క్ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.పార్క్ యజమానులు,కార్మికులు, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామి వారిని వేడుకున్నారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టెక్స్ టైల్ పార్క్ యజమానులు, కార్మికులు,గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోల స్నేహకు శివంగి ఉత్తమ ఆత్మీయ పురస్కారం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్లపల్లి మండలం నేరేళ్ళ గ్రామానికి చెందిన కోల స్నేహకు పీపుల్స్ మీడియా పాయింట్ వారి శివంగి ఉత్తమ ఆత్మీయ పురస్కారం హైదరాబాదులోనీ రవీంద్ర భారతి లో అందజేశారు.జానపద రచయిత,గాయనిగా రాణిస్తూ చిన్నప్పటినుండి పాటలంటే ప్రాణంగా ముందడుగు వేసి వందకు పైగా పాటలు రాసి,పాడి జానపద గేయాలతో అలరిస్తున్న కోల స్నేహ ది తంగళ్లపల్లి మండలం నేరేళ్ళ గ్రామం.అల్లిబిల్లి సోకులాడి సిట్టమ్మి పాటతో ప్రజల మనసులు గెలుచుకొని శివంగి ఉత్తమ ఆత్మీయ పురస్కారం స్నేహ అందుకుంది.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పీపుల్స్ మీడియా పాయింట్ వారి శివంగి ఆత్మీయ పురస్కారం ఉత్తమ జానపద రచయిత,గాయనిగా రవీంద్ర భారతి హైదరాబాదులో ఈ అవార్డును అందించారు.తన విజయానికి తల్లి తండ్రులు విజయ మల్లేశం,భర్త వినయ్ కుమార్,సోదరుడు ఇచ్చోడ శేఖర్ అని కోల స్నేహ పేర్కొన్నారు.తనను ఆదరిస్తున్న ప్రేక్షకులు, అభిమానులకు,ప్రజలకు స్నేహ కృతజ్ఞతలు తెలిపారు

## అక్రమ కేసులకు భయపడేది లేదు

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత వైఖరితోతెలంగాణ రాష్ట్ర సాధకులు,తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను విచారణ పేరుతో వేధిస్తున్నందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా తంగళ్ళపల్లి మండ



లంలో అన్ని గ్రామాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడంతో 18 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన కేసులు నమోదు చేసి నోటీసులు ఇచ్చారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న అన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజభీంకార్ రాజన్న మాట్లాడుతూ అక్రమ కేసులకు భయపడేది లేదు అని,వేధింపులకు గురి చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. అనంతరం మండల బిఆర్ఎస్ నాయకులకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రాంమోహన్ సంఘీబావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,మాట్ల మధు,కర్నె బాలయ్య,పూర్మాని రాజశేఖర్ రెడ్డి,శ్యాగ దేవేందర్,బండి జగన్,అబ్బాడి తిరుపతి రెడ్డి,మీసాల కృష్ణ,దొంతినేని చందర్ రావు, గుండి మహేష్,గుగిల్ల అంజనేయులు, శ్రీకాంత్ రావు, గుగ్గిల్ల భూమేష్,అల్వాల సాయి,సుంచుల జీవన్, ఇమ్మనేని అమర్ రావు,పోచంపల్లి రంగయ్య, తిరుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరి చేయాలని మంత్రికి వినతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు మండల నాయకులు బుధవారం కలిశారు.మండలములో మిగిలిన బీటీ రోడ్లు మరియు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరి చేయాలనీ హైదరాబాద్ లో కలిసి విన్నవించగా, మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్,నాయకులు మహేందర్ రెడ్డి,ఎలగందుల ప్రసాద్,మాజీ ఎంపీపీలు వెంకట రమణారెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్,అధికార ప్రతినిధి పసులవెంకటి,ఆకుల సత్యనారాయణ ఉన్నారు.



## వేణుగోపాల స్వామి ఆలయ అధ్యక్షులుగా మట్టరామశర్మ

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**మద్దికుంట వేణుగోపాల స్వామి ఆలయంలో,ఆలయ నిర్వహణ కోసం గ్రామస్తుల సమక్షంలో బుధవారం నూతన ఆలయ కమిటీని ఎన్నుకున్నారు.ఆలయ నూతన కమిటీ అధ్యక్షులుగా మట్ట రామశర్మ ను నియమించారు.ఆలయ సలహా దారులుగా జనగామ శరత్ రావు,ఉపాధ్యక్షులుగా కదిరె తిరుపతి,ఇల్లందుల వెంకట్,ప్రధాన కార్యదర్శి కర్ణాలఅనిల్,కోశాధికారి సురభి సురేందర్ రావు, సహాయ కార్యదర్శి కదిరే ప్రశాంత్ గౌడ్,ఇరని రాజు,కార్యవర్గ సభ్యులు గావడ్ల తిరుపతి,చాకలి నర్సింలు,సూత్రపు వేణు, సుంచు మహేష్,జినుక మంజుల,సురభి లత,మంగలి రాధ,బెత్తుల రాములు,సంపంగి మల్లయ్య,కదిరే భూమయ్య,లు పాల్గొన్నారు.



# అలకబూనిన అధికార కార్పొరేటర్లు.. మతలబు ఏమిటో?

## రామగుండం కార్పొరేషన్‌లో మొదలైన రగడ

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజకీయ వేడి మళ్లీ పెరిగింది. 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశం సందర్భంగా అధికార పార్టీ కార్పొరేటర్ల వైఖరి చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఒకటో డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ చేసిన ప్రకటన కార్పొరేషన్ వర్గాల్లో కొత్త కలకలం రేపుతోంది. ఒకటో డివిజన్ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన మడిపెల్లి విజయ మల్లేష్ సతీమణి తొలిసారిగా బడ్జెట్ సమావేశానికి హాజరయ్యారు. అయితే సమావేశం అనంతరం విడుదల చేసిన ప్రకటనలో కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదర్శాన్ని అనుసరిస్తూ ఇకపై కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశాలకు హాజరుకాబోమని స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో అధికార పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయా? లేక ఇది వ్యూహాత్మక నిర్ణయమా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బడ్జెట్ సమావేశం వంటి కీలక సమయంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కార్పొరేషన్‌లో ఇటీవల అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపులు, అధికారుల వైఖరి వంటి అంశాలపై అసంతృప్తి పెరిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే కొంతమంది కార్పొరేటర్లు అలకబూనినట్లు తెలుస్తోంది. అయితే అధికార పార్టీ నుంచి ఎలాంటి అధికారిక వివరణ రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇక ప్రతిపక్షాలు మాత్రం ఈ అంశాన్ని పెద్ద ఎత్తున ఎత్తిచూపే ప్రయత్నంలో ఉన్నాయి. ప్రజల సమస్యలను పక్కనబెట్టి, రాజకీయ వైఖరులతో సమావేశాలకు దూరంగా ఉండటం సరైంది కాదని విమర్శిస్తున్నాయి. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు సమావేశాలకు హాజరు కాకపోతే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో చెప్పాలని ప్రశ్నిస్తున్నాయి. మరోవైపు, మడిపెల్లి విజయ మల్లేష్ ప్రకటనతో మరికొంతమంది కార్పొరేటర్లు కూడా ఇదే బాటలో నడిచే అవకాశాలపై చర్చ జరుగుతోంది. అదే జరిగితే కార్పొరేషన్ కార్యకలాపాలు మరింత ప్రభావితమయ్యే అవకాశముంది. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకత్వం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరిస్తుందా? లేక ఈ రగడ మరింత ముదురుతుందా? అన్నది వేచి చూడాల్సిందే. రామగుండం కార్పొరేషన్ రాజకీయాలు మళ్లీ హాట్ టాపిక్‌గా మారాయి.

# జగిత్యాల వార్త

## శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో సాయినామ సప్తహసం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



పట్టణంలో కృష్ణానగర్ లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న సాయి నామ సప్తాహం బుధవారం 5వ రోజు కు చేరింది. వారం రోజులు 24 గంటలు జరిగే ఈ అఖండ సాయి నామ సప్తహం లో పాల్గొంటున్న భక్తులకు చాయ్ అల్పాహారం భోజనం సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాతలు సాయి నామ సప్తహం చదువుతూనే, కోలాటాలు వేస్తూ, కోలాటాలకు అనుగుణంగా ఆడుతూ పాడుతూ ఆనందంగా సాయి నామ సప్తహం పటిస్తున్నారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు నాగుల కిషన్ గౌడ్, కన్వీనర్, నిర్వహకుడు, గురుస్వామి, మారకైలాసం, కార్యవర్గ సభ్యులు, భక్తులు, మాతలు మరియు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలు ఉమా మేడంకు ఘన వీడ్కోలు

బీర్‌పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్. పి హెచ్.ఎస్) లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గా సుదీర్ఘ కాలం సేవలందించిన శ్రీమతి అవధాని ఉమా ఈనెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఉద్యోగ విరమణ వీడ్కోలు వేడుకను బుధవారం రోజున పాఠశాలలో ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు గ్రామస్తులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉమా మేడం పాఠశాలలో అంకితభావంతో పనిచేస్తూ, విద్యార్థులకు ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆమె క్రమ శిక్షణకు మారుపేరు అని క్రమశిక్షణ, బోధనా శైలి తోటి ఉపాధ్యాయులకు కూడా స్ఫూర్తిదాయకమని విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. విద్యా రంగంలో ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమని తెలుపుతూ, ఆమె శేష జీవితం ఆయురారోగ్యా లతో సాగాలని ఆకాంక్షించారు. అందరి హృదయాల్లో నిలిచిన ఖిఉమా మేడంఖి:తుంగూర్ గ్రామస్తులు మరియు యువత మాట్లాడుతూ.. గ్రామంలోని విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టులో నాణ్యమైన విద్యను అందిం చడంలో ఉమా మేడం పాత్ర కీలకమని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆమె పడిన తపన, పాఠశాల లో విద్యార్థుల చదువులో చూపిన చొరవ మరువ లేనివని, ఆమె ఎప్పటికీ తమ గ్రామం మరియు విద్యార్థుల హృదయాల్లో నిలిచిపోతారని భావోద్వేగం తో తెలిపారు. అనంతరం ఉమా మేడం ను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో , మండల విద్యాధికారి నాగభూషణం, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి , సత్యరాజ్, శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు సత్యనారాయణ మరియు తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, ఎస్.ఎం.సి సభ్యులు మరియు ఉప సర్పంచ్ శీలం లింగన్న, దోసరపు బుచ్చన్న, రాకేష్ మరియుగ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయనికి స్థలం కేటాయించాలని వినతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయనికి స్థలం కేటా యించాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన జిల్ల కాంగ్రెస్ అధ్యక్షులు గజెంగి నందయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల కొరకు పని చేస్తుందని ఆయన ఇప్పటివరకు పార్టీకి సొంత భవనం లేకపోవడం బాధాకరం అని త్వరలోనే పార్టీ కి భవన నిర్మాణం చేస్తామని కలెక్టర్ సానుకూలం గా స్పందించారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు..



# వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో వేసవి కాలంలో తాగునీటి సరఫరా సజావుగా జరిగేలా చేపట్టిన పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తాగునీటి సరఫరా పనులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి మరమ్మతులు మరియు ఇతర పనుల కోసం 4 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మిషన్ భగీరథ గ్రిడ్ సరఫరాలో ఎక్కడా అంతరాయం కలగకూడదని, వేసవిలో చివరి ఇంటి వరకు నీరు అందేలా చూడాలని స్పష్టం చేశారు. కొన్ని గ్రామాల్లో పనులు మంజూరై చాలా రోజులు గడిచినా పురోగతి లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామసభలకు మిషన్ భగీరథ ఏఈలు తప్పనిసరిగా హాజరై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, ఏప్రిల్ 15 లోపు సమస్యలన్నీ పరిష్క రించాలని సూచించారు. తాగునీటి లీకేజీలను అరికట్టా లని, నీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ లకు విడుదలైన ఆర్థిక సంఘం నిధుల్లో 50 శాతం వరకు తాగునీటి అవసరాలకే ఖర్చు చేయవచ్చని, అందుబాటులో ఉన్న నిధులతో హ్యాండ్ పంప్స్, పంప్ సెట్ల మరమ్మతులు 15 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బ్రహ్మయ్య, మిషన్ భగీరథ ఈఈ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు షాక్.. జీవన్ రెడ్డి రాజీనామా ప్రభావం

సీనియర్ నేతకు మద్దతుగా వరుసగా రాజీనామాలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి పెద్ద దెబ్బ తగిలింది. నాలుగు దశాబ్దాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు టి. జీవన్ రెడ్డి రాజీనామా ప్రభావం క్రమంగా బయటపడుతోంది. ఆయనకు మద్దతుగా స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా తమ పదవులకు రాజీనామాలు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో కొడిమ్యాల మండలం నర్సింహులపల్లె గ్రామానికి చెందిన 2వ వార్డు సభ్యుడు మేడిపల్లి బాపురెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. జీవన్ రెడ్డి పట్ల పార్టీ వ్యవహరించిన తీరు వివక్షతతో కూడుకున్నదని, ఆయన గౌరవానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ఐక్యంగా నిలబెట్టేందుకు జీవన్ రెడ్డి చేసిన కృషి అపారమని, అలాంటి నేతను మానసిక క్షోభకు గురిచేయడం తగదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిణామాలతో స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో అసంతృప్తి పెరుగుతూ, భవిష్యత్తులో మరిన్ని రాజీనామాలు సంభవించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ అంశం రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారగా, పార్టీ అధిష్టానం దీనిపై ఎలా స్పందిస్తుందో ఆసక్తిగా మారింది. జగిత్యాల కాంగ్రెస్‌లో ఏర్పడిన ఈ పరిస్థితులు రానున్న రాజకీయ పరిణామాలకు దారి తీసే అవకాశం ఉన్నదని విశ్లేషకులు భావిస్తున్నారు.

## 31న ఖని బార్ అసోసియేషన్ ఎన్నికలు

### అదే రోజు ఫలితాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**గోదావరిఖని బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 31 న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు నడిపల్లి కిషన్ రావు, కొసన శ్రీనివాస రావు తెలిపారు. మొత్తం 243 మంది న్యాయ వాదులు సభ్యుల గా ఉన్నారు. వీరిలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి తో పాటు మరో 13 మంది కమిటీ సభ్యులుగా ఉంటారు. ఈ నెల 26, 27?నా నామినేషన్లు, 28న నామినేషన్ ల స్క్రూటినీ ,అదే రోజున ఉపసంహరణ 31 నా ఎన్నికలు అదే రోజున ఫలితాలు వెల్లడించనున్నట్లు వారు తెలిపారు.

# పెండింగ్ కేసుల సత్వరమే పరిష్కరించాలి సీపీ గౌష్ ఆలం.

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించడంతో పాటు మహిళా సంబంధిత నేరాల్లో అలసత్వం వహించవద్దని సిపి గౌస్ ఆలం అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనరేట్ కేంద్రంలో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పెండింగ్ కేసుల డైరీలను సమర్పించి, కేసుల పురోగతిని వివరించారు. కమిషనరేట్ లోని శాంతిభద్రతలు తీసుకోవలసిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పాత కేసులు, ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాల ప్రస్తుత స్థితిగతులను సమీక్షి ంచారు. ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను సీపీ ఆదేశించారు.

సైబర్ క్రైమ్ రిపోర్టింగ్, ఖీసీఐఆర్ఖీ పోర్టల్ వినియోగం, సీసీటీవీ కెమెరాల జియోట్యాగింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఆన్‌లైన్ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీపీ అధికారులకు సూచించారు. ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద డ్రగ్స్ నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సక్రమంగా నిర్వహించాలన్నారు. కలెక్టర్ ప్రజావాణి , పోలీస్ కమిషనరేట్ ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అదనపు డీసీపీలు వెంకటరమణ, ఏసీపీలు వేణుగోపాల్, శ్రీనివాస్ జి, విజయకుమార్, వెంకటస్వామి, మాధవి, యాదగిరిస్వామి, సతీష్ లతోపాటు సీఐలు , ఎస్ఐలు పాల్గొన్నారు.




# చిగురుమామిడిలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రంలో కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని కలిసి బుధవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతులు తాము పండించిన మొక్కజొన్నల కొనుగోలు దళారుల చేతుల్లో కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన క్వింటాలు ధర 2400 రూపాయలుగా నిర్ణయించడమైనది. రైతులు తాము పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల నిబంధనల ఆధారంగా ఎండబెట్టి పూర్తిగా శుభ్రపరచి ప్రభుత్వ కొనుగోలు కేంద్రమునకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందగలరు. కేంద్రానికి తీసుకువచ్చిన మొక్కజొన్నలతో బాటుగా రైతు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా బుక్కుతో బాటుగా పంట ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. రైతుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా ఎకరానికి 6000 చొప్పున రైతు ఖాతాల్లో 70 లక్షల మందికి జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో తహసీల్దార్ ఎం రమేష్, ఎంపీడీవో టీ విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్, విస్తరణ అధికారి ప్రణయ్, ఉప సర్పంచ్ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుబుద్దీన్ వార్డు సభ్యులు, జీపీవో రమేష్, నాయకులు పూల లచ్చిరెడ్డి, గట్టు ప్రశాంత్, ఆకవరం శివ ప్రసాద్, వంగ కనుకయ్య పాల్గొన్నారు.



# ప్రమాద బీమా పాలసీ ప్రతి కుటుంబానికి ధీమా....

**రూ.2 లక్షల రూపాయల బీమా చెక్కు అందజేత ..**

**వెల్డి యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్..**

మానకొండూర్,ప్రభాతవార్త :

ప్రమాద బీమా పాలసీ ప్రతి కుటుంబానికి ధీమా అని వెల్డి యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ డి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని రంగపేట గ్రామానికి చెందిన కంకణాల శ్రీలత (48) అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. వెల్డి యూనియన్ బ్యాంకు లో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం లో రూ. 436 రూపాయలతో ప్రమాద బీమా పాలసీని నమోదు చేసుకుంది. ప్రమాదవశాత్తు ఆమె మృతి చెందగా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం ద్వారా మంజూరైన రూ. 2 లక్షల రూపాయల చెక్కును మృతురాలి కుమారుడు రాజశేఖర్ రెడ్డి కి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ తప్పకుండా ప్రమాద బీమా పాలసీ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ యు సాయి శివ, క్యాషియర్ పి. క్రిష్ణ కాంత్, సిబ్బంది దివ్య, కుటుంబ సభ్యులు రాజు, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్కను కలిసిన మండల సర్పంచులు

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండల సర్పంచులు హైదరాబాదులో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా అసెంబ్లీ సమావేశం వద్ద బుధవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి మానకొండూరు మండల సర్పంచులు ప్రజా సమస్యల పై మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మానకొండూరు మండలంలో ప్రధానంగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రధాన రహదారులు పూర్తిగా గుంతలుగా మారి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ప్రధాన రోడ్ల తక్షణమే నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర మంత్రి సీతక్కను ఎమ్మెల్యే కవ్వంపల్లి, సర్పంచులు కోరారు. రాష్ట్ర మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి రోడ్ల నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, లక్ష్మీపూర్, మద్దికుంట, అన్నారం, ఈదుల గట్టేపల్లి, కొండపలకల, ఖాదరగూడెం, నిజాయితీ గూడెం, ముంజంపల్లి, రంగపేట, గట్టుదుద్దనపల్లి, చెంజర్ల గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

# అల్ఫోర్స్ లో ముందస్తు శ్రీరామనవమి

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

శ్రీరాముడు ధర్మానికి ప్రతీక అని,ప్రేమ ఆప్యాయతకు గొప్ప నిర్వచనమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాటు చేసినటువంటి ముందస్తు



శ్రీరామనవమి వేడుకలకు ఆత్మీయ అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు..శ్రీరాముని చిత్రపటానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని శోభయమానంగా ప్రారంభించారు. రాముడిని కొలిచిన వారికి కష్టాలు తొలగిపోతాయని,విజయాలు కలుగుతా యని తెలిపారు. రామాయణ గ్రంధాన్ని పఠించినట్లయితే ఉజ్వలమైన భవిష్యత్తు లభిస్తుందని అభిప్రాయపడ్డారు. శ్రీరామనవమిని పురస్కరి ంచుకొని భారత దేశంలో గొప్ప పండుగగా నిర్వహించుకుంటారని ప్రధానంగా దేశ రాజధాని లోని ఢిల్లీలో గల రాం లీల మైదానంలో చాలా గొప్పగా ఈ వేడుకను వేడుకగా నిర్వహించడం భారత దేశ ప్రజలకు గొప్ప అనుభూతినిస్తుందని చెప్పారు. భారతదేశ సంస్కృతి ఉట్టిపడేలా ఈ వేడుకలను చాలా ఉత్సాహంతో భక్తిశ్రద్ధలతో యావత్ భారతదేశం లోనే కాకుండా వివిధ దేశాలలో సైతం శ్రీరామనవమిని చాలా పవిత్రమైన పండుగగా జరుపుకుంటారని వారు చెప్పారు..శ్రీరామ నవమిని పరిష్కరించుకుని విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా "శ్రీరామ చరిత్ర" ను లవకుశల వేషధారణలో విద్యార్థులు చాలా చక్కగా వర్ణించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# హోంగార్డుకు రూ.20 వేలు వితరణ..

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ గ్రామానికి చెందిన కొండ్ర అనిల్ కుమార్ హోంగార్డుగా జగిత్యాల జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నాడు. హోంగార్డు



జీతంతో అనిల్ కుమార్ తన కుటుంబాన్ని చాలీ చాలని జీతంతో జీవితాన్ని నెట్టుకొస్తున్న తరుణంలో ఆయన భార్య తీవ్రమైన అనారోగ్యానికి గురై హైదరాబాదులో చికిత్స పొందుతుంది. ఆపరేషన్ కు అయ్యే వైద్య ఖర్చులు కూడా లేక ఇబ్బందులు పడుతున్న హోంగార్డ్ అనిల్ కుమార్ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని 2001 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు రూ. 20వేల రూపాయలను ఆర్థికంగా అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న కుటుంబానికి మానవత్వంతో ముందుకు వచ్చి అండగా నిలిచిన స్నేహితులను పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా తనను ఆర్థికంగా ఆదుకున్న తన పదవ తరగతి బ్యాచ్ స్నేహితులకు అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.

## కోరపల్లిలో.. ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో జరిగిన అక్రమాలపై.. పిడి శ్రీనివాస్, విజిలెన్స్ అధికారుల విచారణ..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామపంచాయితీలో కొందరు ఇందిరమ్మ ఇండ్ల సభ్యులు ఇండ్ల కేటాయింపులో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని ఇటీవల గ్రామస్తులు ఆధారాలతో యుక్తంగా కరీంనగర్‌లో ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజావాణిలో వారం రోజుల క్రితం ఫిర్యాదు చేయగా.. బుధవారం జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా ఆధేశాల మేరకు హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, హౌసింగ్ డిఈ శ్రీలత, హౌసింగ్ ఏఈ ఐశ్వర్య, విజిలెన్స్ అధికారి బలరాం కోరపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో మూడు గంటల పాటు సమగ్ర న్యాయ విచారణ జరిపారు. కోరపల్లి గ్రామానికి నోటిపై చేసిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను కనీసం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మూడు నెలలుగా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు చేస్తున్న అక్రమ వసూళ్లపై తగు చర్యలు తీసుకుని గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలైన అర్హులకు ఇళ్ల కేటాయించాలని గ్రామస్తులు విచారణకు వచ్చిన అధికారుల ముందు మొరపెట్టుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు జరిగిన సంఘటనపై చొరవ తీసుకుని కులమతాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని గ్రామానికి చెందిన మొగిలిపాక లక్ష్మణ్, గండి చంద్రమోహన్‌లు విజ్ఞప్తి చేసారు. విచారణకు వచ్చిన అధికారులు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్దిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. లబ్దిదారులు పక్క ఇండ్లు ఉన్నవారా..? లేనివారా..? స్వయంగా అధికారులు పరిశీలించారు. కమిటీ మెంబర్లకు అడ్డదారిలో డబ్బులు ఇచ్చారా..? లేదా..? అన్న దానిపై రహస్యంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరిగిన ఈ విచారణపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, డిఈ శ్రీనివాస్‌లు వెల్లడించారు.



## ఇండ్లు కోల్పోతున్న నిరుపేదలకు ఆధారం ఏది ?

### రోడ్డు వెడల్పులో బాధితుల ఆవేదన తీర్చేది ఎవరు ?

### మంత్రి పొన్నం ప్రభాకర్ న్యాయం చేయాలని వేడుకోలు

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

కొత్తపల్లి నుండి చిగురుమామిడి మీదుగా హుస్నాబాద్ వరకు వెళుతున్న నాలుగు లైన్ల ప్రధాన రహదారి పనుల దృష్ట్యా సుందరగిరిలో ఇండ్లు



కోల్పోతున్న బాధితులకు న్యాయం చేసేది ఎవరని ప్రశ్నిస్తున్నారు. గత రెండు రోజులుగా గ్రామంలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా 40 ఫీట్ల రోడ్డు కోసం ఇరుపక్కల ఉన్న ఇండ్లకు మార్కింగ్ లు ఇచ్చిన ఇంజనీరింగ్ అధికారులను గ్రామస్థులు అడిగారు. తాము నిర్మించుకున్న ఇండ్లు పూర్తిగా కోల్పోతున్నామని తమకు ప్రత్యామ్నాయ మార్గాలు ప్రభుత్వం చూపించాలని కోరుతున్నారు. ఇండ్లు కోల్పోతున్న నిరుపేదలను గుర్తించి కనీసం ఇందిరమ్మ ఇండ్లను అయినా నిర్మించి ఇచ్చి ఆదుకోవాలని, లేదంటే నష్ట పరిహారం ఇచ్చి రోడ్డు పనులు కొనసాగించాలని కోరుతున్నారు. లక్షలాది రూపాయల విలువ కలిగిన ఇండ్లను రోడ్డు వెడల్పు పేరుతో నిర్దాక్షి ణ్యంగా కూల్చి నిరాశ్రయలుగా నిలబడితే మా కుటుంబాలు రోడ్డున పడవలసి వస్తుందని ప్రభాత వార్త ద్వారా అంటున్నారు. ఫోర్ లైన్ రోడ్డు వస్తుందని సంతోష పడాలా? ఉన్న ఇల్లు కోల్పోవలిసి వస్తుందని బాధ పడాలో తమను ఎవరు ఆదుకుంటారని ఆశతో ఎదిరి చూస్తున్నారు. కచ్చితంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తమకు న్యాయం చేయాలని రోడ్డు వెడల్పు పనుల్లో ఇండ్లు కోల్పోతున్న సుందరగిరి గ్రామ ప్రజలు కోరుతున్నారు. బాధితులకు పరిష్కార మార్గం చూపించాలని వేడుకుంటున్నారు.

## జెపీఎల్ సీజన్3 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:*

జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో జమ్మికుంట ప్రీమియం లీగ్



(జెపిఎల్) సీజన్3 క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను జెపీఎల్ నిర్వహకులు, క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని,క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రస్తుత యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా ప్రస్తుత పరిస్థితులలో తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని క్రీడల పట్ల శ్రద్ధ చూపించి ఏదో ఒక క్రీడ పై నైపుణ్యత సాధించాలని తమను కన్నా తల్లిదండ్రులపై గౌరవం చూపించాలని కోరారు. ఇలాంటి టోర్నమెంట్లు స్థానిక క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని జట్లు క్రీడాస్ఫూర్తితో పోటీ పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్,స్థానిక కౌన్సిలర్ దిడ్డి కోమల,దిడ్డి రాము మాచెర్ల రాజు, కందాల రాము, శ్రీనివాస్,రాము క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు...

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

భవిష్యత్తును చిత్తు చేసే మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, అవి జీవితాన్ని నాశనం చేస్తాయని హెడ్ కానిస్టేబుల్ శంకర్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని న్యూ శాతవాహన హైస్కూల్ లో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మత్తు పదార్థాలను అలవాటు చేసుకోకూడదని, వాటివల్ల అనేక దుష్పరిణామాలు ఉన్నాయని అన్నారు. అనంతరం వకులాభరణం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... సమాజానికి నష్టం కలిగించే విద్యార్థుల ఆరోగ్యానికి హాని చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. పరాంకుశం కిరణ్ కుమార్ మాట్లాడుతూ... మత్తు పదార్థాల ఉపయోగము వల్ల కలిగే




నష్టాలు ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుండి ఎలాంటి వస్తువులను తీసుకోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం ఆర్గనైజర్ సమ్మయ్య, ఉపాధ్యాయులు రాజయ్య, నాజియా, రిజ్వానా, శిరీష, రమేష్, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## అండర్ డ్రైనేజీలోకి దిగి డ్రానేజీ పరిస్థితినీ పరిశీలించిన మున్సిపల్ చైర్మన్...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల అండర్ డ్రైనేజీని బుధవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అండర్ డ్రైనేజీలోకి దిగి డ్రైనేజీ పరిస్థితిని స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జమ్మికుంట మున్సిపాలిటీ



పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనిలో వర్షకాలంలో కురిసే వర్షాల కారణంగా డ్రైన్ సమస్య వల్ల ఇళ్లలోకి నీరు చేరుతుందని అట్టి సమస్య పరిష్కారం కోసం శ్రీరామ హాస్పిటల్ నుండి అంబేద్కర్ కాలనికి వెళ్లే అండర్ గ్రౌండ్ డ్రానేజ్ లోపలికి వెళ్ళి డ్రానేజీ యొక్క పరిస్థితినీ పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ ఈ డ్రైనేజీ రెండువైపుల నుండి వస్తున్నా మురికి నీటితోపాటు ప్రజలు వాడి పడేసిన ప్లాస్టిక్ బాటిల్లు,కవర్లు,సంచులు ఎక్కువగా పేరుకుపోవడం వల్ల కొన్నిచోట్ల డ్రైన్ బ్లాక్ అయి దెబ్బతినడం జరిగిందని రాబోయే వర్షకాలంలో ప్రజలకు ఎలాంటి వరద నీటి సమస్య తలెత్తకుండా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొలుగురి సురేష్, వడ్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిన్ లాండ్ దేశ సందర్శనకు .... వీణ వంక మండల విద్యాధికారిని ఎంపిక.

*వీణ వంక,ప్రభాత వార్త:*

ఏప్రిల్ 21 నుండి 24 వరకు పిన్ లాండ్ దేశ విద్యా విధానాన్ని



అధ్యయనం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 28జిల్లాల నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేయగా,కరీంనగర్ జిల్లా నుండి వీణ వంక మండలం లో నీ మామిడాల పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు, మండల విద్యాధికారిని సుద్దాల శోభారాణి నీ ఎంపికచేసినట్లు రాష్ట్ర విద్యా శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈమె ఎంపికట్ల మండల ములో నీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సర్పంచులు ,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ......ఆర్థిక సహాయం.

*వీణ వంక,ప్రభాత వార్త:*

వీణ వంక మండలం మళ్ళా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన మో రె చంద్రయ్య అనే వ్యక్తి బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు.గ్రామస్థుల ద్వారా సమాచారమందుకొన్న అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి మృతుని ఇంటి కి వెళ్లి మృతికి గల కారణాలు తెలుసుకొని, ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం పార్టీ దేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు.ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట మండల ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షుడు [illegible] కిరణ్,అమ్మ ఫౌండేషన్ కార్యదర్శి ముద్దసా నీ శ్రీనివాస్,గ్రామ కాంగ్రెస్ నాయకుడు నిమ్మల సమ్మయ్య తో పాటు తదితరులు ఉన్నారు.



# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

డబుల్ బెడ్ రూమ్ పేరిట గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టింది

ట్రాక్టర్లు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల్లో మినహాయింపు ఇవ్వాలి

అసెంబ్లీలో మాట్లాడిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కొనియాడారు. బుధవారం తెలంగాణ అసెంబ్లీలో ఇందిరమ్మ ఇళ్ల అంశంపై జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. గతంలో 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ హయాంలోనే పేద, మధ్యతరగతి కుటుంబాలకు లక్షలాది ఇళ్లను మంజూరు చేసి అండగా నిలిచామని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆరఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని పదేళ్ల పాటు ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి విడతగా 5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని, ఇందులో ఇప్పటికే 4.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నాయని వెల్లడించారు. ఉపాధి కోసం ట్రాక్టర్లు వినియోగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించి మినహాయింపు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎల్.3 కేటగిరీలో ఉన్న వారికి, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో కేవలం సిమెంటు మాత్రమే డ్రా చేసుకున్న వారికి ప్రస్తుతం బిల్లులు రావడం లేదని సభ దృష్టికి తీసుకెళ్లారు. పేదలకు మేలు జరిగేలా నిబంధనలను సవరించి త్వరితగతిన బిల్లులు చెల్లించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విన్నవించారు. సంక్షేమ పాలనలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుం టుందని విజయరమణ రావు స్పష్టం చేశారు.

## మెడికల్ బోర్డు నిలిపివేతపై ఆగ్రహం

ప్రభుత్వ వైఖరిని ఖండించిన ఏఐటీయూసీ నేతలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డు నిలిపివేతపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ ఏఐటీయూసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓపెన్‌కాస్ట్ గనుల్లో జరిగిన టెండర్ల అవినీతిపై చర్యలు తీసుకోకుండా, కార్మికులకు సంబంధించిన మెడికల్ బోర్డుపై మాత్రమే విజిలెన్స్, ఏసీబీ కేసులు నమోదు చేయడం అన్యాయమని వారు విమర్శించారు. సింగరేణి ఆర్జీ3 ఏరియాలో నిర్వహించిన 'సేవ్ సింగరేణి పోరుజాత' గేట్ మీటింగ్‌లలో ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఓపెన్‌కాస్ట్‌లలో జరిగిన టెండర్ల అక్రమాలపై ప్రభుత్వం, యాజమాన్యం ఎందుకు విజిలెన్స్, ఏసీబీ కేసులు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. అవినీతి ఉన్న చోట చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వదిలి, కార్మికుల సంక్షేమంపై దృష్టి పెట్టిన మెడికల్ బోర్డును నిలిపివేయడం అన్యాయమన్నారు. కష్టపడి బొగ్గు తవ్వే కార్మికుల పట్ల ప్రభుత్వం పక్షపాత ధోరణి అవలంబిస్తోందని వారు ఆరోపించారు.



గతంలో మెడికల్ బోర్డులో అవినీతి జరిగి ఉంటే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, బోర్డును పూర్తిగా నిలిపివేయడం దుర్మార్గమని పేర్కొ న్నారు. మార్చి 24న అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్య లను ఏఐటీయూసీ తీవ్రంగా ఖండించింది. కార్మిక సమస్యలపై సాను కూల దృక్పథంతో స్పందించాల్సిన సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని నేతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను మర్చిపోయి సింగరేణి కార్మికులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శిం చారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మెడికల్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వం, యాజమాన్యాన్ని వారు కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేయాలి

పెద్దపల్లి ఎంపీడీవో శ్రీనివాస్



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు వేగ వంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. బుధవారం పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లా డుతూ గ్రామంలో ఎక్కడా పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం లేకుండా నిర్మూలన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నర్సరీలో నూతన మొక్కల పెంపకం చేపట్టాలని, నర్సరీ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## జూలపల్లి వాసికి గౌరవ డాక్టరేట్ ప్రధానం

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రానికి చెందిన జగన్నాథం నరసయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్లలో పొలిటికల్ సైన్స్ విభాగంలో సహ ఆచార్యునిగా పనిచేస్తున్న జగన్నాథం నరసయ్య కు కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ డిగ్రీ ని పొందారు. ఈయన ట్రైబల్ ఉమెన్ ఎంపవర్మెంట్ త్రూ ఎస్ హెచ్ జి ఇన్ తెలంగాణ ఏ స్టడీ అనే అంశంపై ప్రొఫెసర్ పి.సమ్ములాల్ పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేసి ఈనెల 9వ తేదీన వైవాను కూడా పూర్తి చేశాడు. ఈ సందర్భంగా కళాశాలలో డాక్టర్ జె.నరసయ్యను స్టాప్ క్లబ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందించి, శాలువా తో ఘనంగా సన్మానించారు. జూలపల్లి వాసికి గౌరవ డాక్టరేట్ రావడంతో తోటి మిత్రులు మల్లెత్తుల సంతోష్, బొమ్మన వేణి సతీష్, ఆవుల రాజు, తోటి మిత్రులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## డిప్యూటీ తాహసిల్దార్‌గా శంకర్ బాధ్యతలు స్వీకరణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్‌గా గర్రెపల్లి శంకర్ బాధ్యతలు స్వీకరిం చారు. ఆయనను కాల్వ శ్రీరాంపూర్ నుండి సుల్తానా బాద్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. గతంలో ఇక్కడ డిప్యూటీ తాహసిల్దార్‌గా విధులు నిర్వహించిన అన్నపురెడ్డి రాకేష్ బదిలీపై వెళ్లడంతో ఆ స్థానము ఖాళీగా ఉండగా, ప్రభుత్వం గర్రెపల్లి శంకర్‌ను నియమించింది. ఈ సందర్భంగా గర్రెపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు సకాలంలో చేరేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది వినయ్, రాజేందర్, సుకుమార్, వినోద్, సమ్మయ్య తదితరులు శంకర్‌ను శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మేకల

కాల్వ శ్రీరాంపూర్. ప్రభాతవార్త:



కాల్వ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు బుధవారం సభ్యులం దరి సమక్షంలో జరిగాయి. గౌరవ అధ్యక్షునిగా సొనాయి టెంకం చంద్రమోళి (ఆంధ్ర జ్యోతి), అధ్యక్షునిగా మేకల మల్లేష్ యాదవ్, (ఆంధ్రప్రభ), ఉపాధ్యక్షునిగా అనుముల అనంతరెడ్డి, (వార్త), ప్రధాన కార్యదర్శిగా సిద్ధం సదా నందం, (నమస్తే తెలంగాణ), కోశాధికారిగా శ్రీమంతుల కొండాల్, (హెచ్‌ఎంటీవీ), కార్యవర్గ సభ్యులుగా రావి కోటేశ్వర్ లింగం, (సాక్షి) వీరగోని రమేష్ గౌడ్, (ఈనాడు), మెట్టు మధుకర్ గౌడ్, (మన తెలంగాణ) గాదర్ల వెంకట్రాజ, (ప్రజా గొంతుక) జిలకర రమేష్ (ప్రజా దర్బార్)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు




## రైతు రిజిస్టరీ లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రైతు రిజిస్టరీ లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. బుధవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఉన్న 79 శాతం ఫార్మర్ రిజిస్టరీని 85 శాతం వరకు పెంచే విధంగా మండల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించి రైతుల ఈ కేవైసీ పూర్తి చేయాలని సూచించారు. రైతు బీమా పథకం అమలుపై అధికారులు శ్రద్ధ పెట్టి రైతు మరణించిన తర్వాత త్వరగా దరఖాస్తులు పంపిస్తూ కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చూడాలన్నారు. రాబోయే వానాకాలం సీజన్ కు అవసరమైన యూరియా పంపిణీ సజావుగా జరిగేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా నూతన సాగు పద్ధతులు, భూ సారం పెంపు, పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రణాళిక ప్రకారం జరగాలని, కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం వచ్చేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత జాబ్ మేళా అవకాశాలను వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిరుద్యోగ యువత జాబ్ మేళా ద్వారా వచ్చే ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్‌లో జరుగుతున్న జాబ్ మేళాను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అనేక చర్యలు చేపట్టిందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా అనేక నైపుణ్యం కోర్సులలో శిక్షణ అందిస్తూ వెంటనే మంచి ఎంఎన్సీ కంపెనీలలో ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. టాస్క్ సెంటర్ లో రిజిస్టర్ అయిన నిరుద్యోగులకు తప్పనిసరిగా ఉపాధి అందేలా చూస్తామని, ఇక్కడ రెగ్యులర్ గా జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. వివిధ కంపెనీల ద్వారా జరుగుతున్న ఈ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణతో పాటు ఉపాధి కూడా కల్పించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. యువత ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట టాస్క్ సెంటర్ కౌసల్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చెక్కు అందజేత

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:** మండలంలోని పందిళ్ళ గ్రామంలో డబ్బేటా రాధ ఇటీవల మృతి చెందింది మృతురాలు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద తెలంగాణ గ్రామీణ బ్యాంకులో 20 రూపాయలు ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది బుధవారం మృతురాలి భర్త దెబ్బేట మల్లయ్యకు పీఎం సురక్ష బీమా యోజన పథకం కింద 2 లక్షల రూపాయలు మంజూరు కాగా బ్యాంక్ మేనేజర్ వడ్లకొండ మహేష్ చెక్కును మల్లయ్యకు అందజేశారు



# రెండు రోజులుగా పెట్రోల్ కొరత

**బంకుల్లో నో స్టాక్ బోర్డులు**

**ఆందోళన చెందుతున్న వాహనదారులు**

**బంకు లో పనిచేసే సిబ్బంది పెట్రోలు బ్లాక్ చేస్తున్నారని ఆరోపణలు**

**పెట్రోల్ కొరత లేదంటున్న అధికారులు**



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలో గత రెండు రోజుల నుండి పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పడడంతో వాహనదారులు తీవ్రస్థాయిలో ఆందోళన చెందుతున్నారు రెండు రోజులుగా పలు బంకుల్లో సరిగా పెట్రోల్ డీజిల్ లభించక పోవడంతో ఉన్న బంకుల వద్ద వాహనదారులు బారులు చేరుతున్నారు పెట్రోల్ బంకులలో నో స్టాక్ బోర్డులు దర్శనం ఇవ్వడంతో వాహనదారులు ఆందోళనకు గురైతున్నారు ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న బంకులలో వాహనాలలో పోయించుకోవడమే కాకుండా ఇతర బాటిళ్లలో క్యాన్లలో పెట్రోల్ డీజిల్ లను తీసుకొని ముందు జాగ్రత్త పడుతున్నారు ఇదిలా ఉండగా బంకుల్లో పనిచేసే కొందరు సిబ్బంది పెట్రోలు డీజిల్ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు రెండు రోజులుగా పెట్రోల్ డీజిల్ సరిగా లభించకపోవడంతో నిత్యవసరాలు కుంటుపడుతున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు మరోపక్క తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ఎలాంటి ఇంధన కొరత లేదని స్పష్టంగా పేర్కొంటున్నప్పటికీ బంకుల్లో సరిగా పెట్రోలు లేకపోవడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు బ్లాక్ మార్కెట్కు పెట్రోల్ డీజిల్ తరలించి సాధారణ ధర కంటే అధిక ధరకు విక్రయాలు జరుగుతున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని వాహనదారులు పేర్కొంటున్నారు అన్ని బంకుల్లో సక్రమంగా పెట్రోల్ డీజిల్ వచ్చేలా చర్యలు చేపట్టాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు బ్లాక్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు కృత్రిమ కొరతసృష్టించవద్దని కోరుతున్నారు




## మల్యాల లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకుల నిరసన

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల తహసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దారు వసంతకు అందజేశారు, రిటైర్మెంట్ పొందే ఉద్యోగులకు మొదటి పెన్షన్ ఎంత మొత్తం అదే మొత్తాన్ని చివరి వరకు అమలు చేయాలన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ చట్టాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, దీనివలన ప్రభుత్వ పెన్షనర్ల కుటుంబాలు రోడ్డున పడతారని, ఇప్పటికైనా ప్రభుత్వం పెన్షన్ల సమస్యలను అర్థం చేసుకొని నిబంధనలను ఎత్తివేసి తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు, కార్యక్రమంలో మల్యాల రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ రావు, ఉపాధ్యక్షులు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గాలి పెల్లి అంజయ్య, కోశాధికారి నరసింహారెడ్డి, ప్రచార కార్యదర్శి భూక్య మంగీలాల్, జాయింట్ సెక్రెటరీ వలీ మమ్మద్, పాల్గొన్నారు

## వాహనదారులు ఇంధన కొరతపై వస్తున్న పుకార్లను నమ్మొద్దు

**మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్**

మల్యాల/ ప్రభాతవార్త




ఇంధన కొరత అంటూ పెట్రోల్, డీజిల్ దొరకడం లేదన్నది వాస్తవం కాదని, అట్టి పుకార్లను వాహనదారులు నమ్మి అవస్థలకు గురి కావద్దని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ కోరారు, దేశంలో రాష్ట్రంలో కానీ పెట్రోల్ డీజిల్ కొరత ఏమీ లేదని, ఆయా పెట్రోలియం, చమురు సంస్థలు, అసోసియేషన్లు కూడా స్పష్టమైన ప్రకటన విడుదల చేయడం జరిగిందని, డిమాండ్ కు తగినంత ఇంధన నిలువలు ఉన్నాయని, ఎటువంటి అంతరాయం లేకుండా సరఫరా కొనసాగుతుందని కూడా స్పష్టంగా ప్రకటనలు చేశాయని ఎస్ఐ తెలిపారు, వదంతుల వల్ల ఆందోళన చెంది అవసరానికి మించి పెట్రోలు డీజిల్ కోసం అవస్థలు పడి ఆందోళన చెందవద్దని, వదంతుల వల్లనే అసలు, సమస్యలు, ఇబ్బందులు ఉత్పన్నమవుతాయని దీన్ని గ్రహించాలన్నారు, ఒకేసారి పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తే ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయ న్న విషయాన్ని వాహనదారులు గ్రహించాలని ఎస్సై నరేష్ కుమార్ కోరారు,

## పెన్షన్ వ్యాలిడేషన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన పెన్షన్ వ్యాలిడేషన్ బిల్లు చట్టంగా మారడం లక్షలాది మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు పెనుభూతంలా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు విమర్శించారు. బుధవారం కోరుట్ల పట్టణంలో ఆర్డిఓ కు సంఘ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ చట్టం పెన్షనర్లకు ముప్పు వాటిల్లే గొడ్డలి పెట్టు లాంటి చర్య అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం ద్వారా పెన్షనర్లను రెండు వర్గాలుగా విభజించడం శోచనీయమని వారు పేర్కొన్నారు. 2026 జనవరి 1వ తేదీ కంటే ముందు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఎలాంటి వేతన పెంపుదల లేకపోవడం, కరువు భత్యాన్ని కూడా నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. కేవలం వారు రిటైర్డ్ అయిన రోజున ఉన్న పెన్షన్ ను మాత్రమే చెల్లించే విధంగా నిబంధనలు రూపొందించడం పెన్షనర్ల అస్తిత్వానికే ముప్పు అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞాపన పత్రాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రకాష్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ ఉయ్యాల నరసయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, కోశాధికారి మురళి, వైస్ ప్రెసిడెంట్ భూపతి, శ్రీదేవి, కిషన్, శంకర్, రాజ గంగాధర్, సంఘ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దుట్లలో ఇందిరమ్మ గృహప్రవేశాలు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం మద్దుట్ల నూకపల్లి గ్రామాల్లో బూస గంగరాజు, అవ్వస పుష్పలత లకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి కావడంతో బుధవారం గృహప్రవేశం చేశారు, ఈ మేరకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలతో మల్యాల ఏఎంసీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి ,ఎం పి ఓ ఆమని, మద్దుట్ల గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి , నూక పల్లి సర్పంచ్ శ్రీనివాస్, ఏఈలు జ్ఞానేశ్వర్, లక్ష్మీ ప్రసన్న, కార్యదర్శి అజేందర్, నాయకులు మాజీ ఎంపీపీ పోతాని రవి, బండి రవిగౌడ్, చెట్టుపల్లి నరేష్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, భూమన్న మహిపాల్ రావు, పవన్ రావు, శరత్, జలంధర్, పాల్గొన్నారు,

## గుండేటి లక్ష్మయ్య జ్ఞాపకార్థం చలివేంద్రం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలో గుండేటి లక్ష్మయ్య జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ మేరకు పురపాలక సంఘం వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ 13 వ వార్డు కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మనిచ్చిన వారి జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమాలను చేయడము అభినందనీయమని అన్నారు చలివేంద్రం ఏర్పాటు వలన ప్రజల దాహార్తిని తీర్చవచ్చని అన్నారు ఆయన కుమారుడు గుండేటి మారుతిని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమం అనంతరం అదే వార్డుకు చెందిన రుద్ర సాయి కుమార్ జన్మదిన సందర్భంగా మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పలువురు పట్టణవాసులు పాల్గొన్నారు



# మద్యం సేవించి వాహనం నడిపిన వారికి జరిమానా

**-కమ్యూనిటీ సర్వీస్ విధించిన కోర్టు**

మంథని రూరల్ ప్రభాతవార్త :

మద్యం సేవించి వాహనం నడిపిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని బుధవారం కోర్టులో హాజరు పరచగా మంథని అడిషనల్ జెసిజె మెజిస్ట్రేట్ ఏ.సుధారాణి వారికి శిక్ష విధించారు.ప్రతి ఒక్కరికీ రూ.1500 జరిమానా విధించడంతో పాటు, కమ్యూనిటీ సర్వీస్ కింద మంథనిలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు పండ్లు మరియు స్నాక్స్ పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# రైతు కష్టం పట్టని కాంగ్రెస్

## నష్టపోయిన పంటల పరిశీలన

## బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** రైతు కష్టాలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆరోపించారు. బుధవారం కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో వడ్లు నేలరాలి సుమారు 50 శాతం వరకు నష్టం వాటిల్లిందన్నారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వలేదని గుర్తు చేశారు. అకాల వర్షాలతో రైతు ప్రత్యేక నష్టపోతున్న పట్టించుకునే



నాధుడే కరువయ్యారన్నాడు. పంట నష్టం వాటిల్లినప్పటికీ అధికార యంత్రాంగాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టం వేయించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని వారికి పంట నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు గుంటి పరుశురాములు, బిజెపి సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలందర్, సీనియర్ నాయకులు బర్కం రమేష్, కృష్ణ స్వామి, కదర్ల వికాస్, మల్లబోయిని విజయ్, గుంటి పరుశురాములు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# అంజన్న మాల ధరించి బడికి రావద్దు అనడంతో వివాదం

**రుద్రంగి ప్రభాత వార్త :** అంజన్న మాల ధరించి స్కూల్ కి వెళ్ళిన విద్యార్థిని కొట్టినట్లు సమాచారం, ఈ సంఘటన రుద్రంగి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థులు హనుమాన్ మాలలు ధరించి స్కూల్ కు ఉపాధ్యాయులు మాల ధరించి స్కూల్ కి ఎందుకు వచ్చావని విద్యార్థి ని చితక భాదాడని విషయం తెలుసుకున్న అంజన్న భక్తులు, బీజేపి పార్టీ నాయకులు, హిందువులు , భజరంగ్ దళ్ సభ్యులు మండిపడుతూ స్కూల్ వద్దకు ర్యాలీ గా చేరుకొని ఉపాధ్యాయులను నిలదీసారు. ఇది కాస్త వివాదంగా మారడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నచ్చజెప్పె ప్రయత్నం చేసారు. చివరికి ఉపాధ్యాయులు క్షమాపణ కోరడంతో వివాదం సద్దుమనిగింది. అనంతరం హిందువులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హిందువుల ఐకమత్యం దెబ్బ



తీసేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, ఎక్కడ ఉనికి కొల్పోతామోనని ఇలాంటి చర్యలను ప్రేరేపిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# ఉద్యోగం కోసం కాకుండా, ఉపాధి సృష్టికర్తలుగా మారండి

## సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**



వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశ్రామిక అభివృద్ధి మరియు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని యువతకు పథకాల వివరాలు తెలియజేశారు. ఈ సదస్సులో ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పనితీరు కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం ప్రధాన నిర్వాహకుడు టి. హనుమంతు మార్గదర్శకత్వంలో పారిశ్రామిక పథకాలపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత మరియు మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి సదవకాశాలను వినియోగించుకోవాలని కోరారు గ్రామంలో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం వల్ల నిరుద్యోగులకు సరైన మార్గదర్శకత్వం లభిస్తుందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా పరిశ్రమల కేంద్రం ప్రధాన నిర్వాహకుడు టి. హనుమంతు మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలకు ఉండాల్సిన లక్షణాలు, మార్కెట్ పరిశోధన ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానమంత్రి ముద్ర యోజన , ప్రధానమంత్రి ఉపాధి సృష్టి కార్యక్రమం , ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల ప్రమాణీకరణ పథకం వంటి పథకాల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించి యువతకు దిశానిర్దేశం చేశారు. జిల్లా స్థాయి శిక్షణాధికారి జి. వంశీకృష్ణ మరియు అర్హత పొందిన లెక్కల నిపుణుడు టి. అంజనేయులు మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు కింద వ్యాపారాలను ఎలా అభివృద్ధి చేయాలో వివరించారు. ఉద్యమ్ ధృవపత్రం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పారిశ్రామికవేత్తల అభివృద్ధి కేంద్రం నిర్వాహకుడు కె. జయంత్, సహాయ నిర్వాహకుడు టి. వెంకట శివసాయి విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలోని ఉప సర్పంచ్ జావిద్, వార్డు సభ్యుడు రమేష్ మరియు యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటలను పరిశీలించిన అధికారులు

**చందుర్తి, మార్చి25: ప్రభాతవార్త:** చందుర్తి మండలం లో మంగళవారం ఆశీ రెడ్డిపల్లి, తిమ్మాపూర్ తదితర గ్రామాల్లో వడగండ్ల వర్షంతో దెబ్బతిన్న పంటలను బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. వడగండ్ల వర్షంతో పంటలు నష్టపోయిన రైతుల వివరాలను అధికారులు సేకరించారు. మండలంలో దాదాపు 150 ఎకరాల వరకు పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని, పంట నష్టం నివేదికను ఉన్నత అధికారులకు అందించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి దుర్గరాజు తెలిపారు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## చందుర్తి ఎస్ఐ రమేష్

**చందుర్తి ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో బుధవారం రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త



# రోడ్డు పనులను అడ్డుకున్న అటవీ అధికారులు

## నిలిచిన రోడ్డు పనులు .. ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



**ప్రభాతవార్త కోనరావుపేట** కోనరావుపేట మండల కేంద్రం నుంచి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రోడ్డు అక్కపల్లి శివగలపల్లె గ్రామాల మధ్య గత ఏడాది క్రితం కాంట్రాక్టర్ బిటి రోడ్డు పనులు చేపట్టాడు కానీ మధ్యలో అర కిలోమీటర్ రోడ్డు ను అటవీ అధికారులు అనుమతి లేదని అడ్డుకున్నారు అప్పటినుండి గ్రామస్తులు అధికారుల చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడంలేదని శవంగాలపల్లె గ్రామస్తులు అంటున్నారు ఈ రోడ్డు ఆటవీ ప్రాంతం మీదుగా ఎన్నో ఏళ్ల క్రితం నుంచి ఈ రోడ్డు ఉంది కానీ ఇప్పుడు అటవీ అధికారులు మాత్రం ఈ రోడ్డు మా అటవీ భూమి అని ఈ రోడ్డులో ఎలాంటి అభివృద్ధి పనులు చేయనీయమని వారు రోడ్డు పనులను నిలిపివేశారు కాంట్రాక్టర్ మధ్యలోనే రోడ్డును వదిలేసి అటవీ అనుమతులు వస్తేనే నిలిచిపోయిన రోడ్డు పనులను చేపడతామని అంటున్నారు గతంలో ఈ రోడ్డు దయాణియస్థితిలో ఉండి మట్టి రోడ్డు దెబ్బతిని రాకపోకలు సాగించేందుకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ పరిస్థితిని గమనించి గత ప్రభుత్వం లో రాగట్ల పల్లె టు శవంగాలపల్లె వరకు 368. 30 లక్షల నిధులతో గత 4 ఏళ్ల క్రితం ఈ రోడ్డు పనులను చేపట్టారు అప్పటినుండి ఇప్పటివరకు ఈ అర కిలోమీటర్ రోడ్డు మాత్రం అటవీ అధికారులు అద్దుకొనడంతో శివంగలపల్లి గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు మా గ్రామ అభివృద్ధిని రోడ్డు నిర్మాణాన్ని అటవీ అధికారులు అడ్డుకోకుండా వెంటనే అనుమతి ఇవ్వాలని శవంగలపల్లిగ్రామస్తులు కోరుతున్నారు.

## రోడ్డు పనుల ను అటవీ అధికారులు అడ్డుకున్నారు

## శవంగలపల్లె సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్

కాంట్రాక్టర్ రోడ్డు పనులు చేపడితే అటవీ అధికారులు అడ్డుకొని మా అనుమతి లేనిదే రోడ్డు ఎలా చేస్తారని అడ్డుకున్నారు ఈ విషయమై అధికారుల చుట్టూ తిరిగిన అనుమతి ఇవ్వలేదని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే అటవీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభిస్తామని అన్నారు వెంటనే అనుమతి వస్తే రోడ్డుపనులు ప్రారంభమవుతాయని కాంట్రాక్టర్ అంటున్నారు కానీ అధికారులు త్వరగా అనుమతి ఇచ్చి రోడ్డు పనులను ప్రారంభించాలని కోరారు తాత్కాలిక మరమత్తు చేపట్టాము కానీ వర్షానికి దెబ్బతిని వాహనదారులకు ఇబ్బంది అవుతుందని అన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**చందుర్తి ప్రభాతవార్త** మహిళా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని చందుర్తి సర్పంచ్ పులి సత్తయ్య అన్నారు చందుర్తి మండల కేంద్రంలో మూడవ అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణం, మహిళ సమైక్య భవన నిర్మాణానికి వార్డు సభ్యులతో కలిసి బుధవారం భూమి పూజ చేశారు, ఈ సందర్బంగా సర్పంచ్ పులి సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి మహిళలను కోటీశ్వరులను చేస్తున్నారన్నా .చందుర్తి మండల కేంద్రంలో స్థానికంగా నాలుగు వివో సంఘాలు ఉన్నాయని వాటికోసం భవన నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకుపోగా భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయలు మంజూరు చేశాడన్నారు. మూడవ అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేశారని గుర్తు చేశారు, త్వరలోనే ఇట్టి భవన నిర్మాణాలను పూర్తి చేసి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామ స్వామి, నాయకులు గొట్ట ప్రభాకర్, దారం రామచంద్రం, చిలుక త్రిభువన్, అంగవన్వాడీ సూపరవైజర్ శంకరమ్మ, వార్డు సభ్యులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, వివో సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హాస్పిటల్ కార్మికులకు వేతనాలు చెల్లించండి

**–ఉగాది పండగ రోజు పస్తులు ఉన్న కార్మిక కుటుంబాలు**

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని ప్రభుత్వ హస్పటల్ లో మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న పేషంట్ కేర్ సెక్యూరిటీ, సానిటరీ సిబ్బందికి రెండు నెలల వేతనాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో హస్పటల్ సూపరిండెంట్ కు వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించిన అనంతరం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్పిటల్ కార్మికులకు రెండు నెలల బకాయి వేతనాలు విడుదల చేసిందని కానీ కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఉగాది పండుగ రోజు కార్మిక కుటుంబాలు ఉపవాసం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు నెల అంతా కష్టపడి పని చేస్తే ఇచ్చే వేతనం కేవలం రూ.7000 రూపాయలు మాత్రమే నని రూ.7000 రూపాయలతో కార్మిక కుటుంబాలు ఎలా బ్రతుకుతాయని ప్రశ్నించారు.



ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వం విడుదల చేసిన రెండు నెలల బకాయి వేతనాలు కాంట్రాక్టర్ నుండి ఇప్పించి వచ్చే కొత్త టెండర్లలో కార్మికుల వేతనాలు పెంచాలని అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతోపాటు పిఎఫ్ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందో ళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు నాయకులు ఏల్పుల సురేష్ కార్మికులు చందు, రమ స్వరూప, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి పోస్టల్ ఇన్సూరెన్స్ సౌకర్యం

**–సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

రామగిరి ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ సిబ్బందికి భద్రత కల్పించేందుకు ముఖ్యమైన చర్యగా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకవచ్చామని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం పంచాయతీ సిబ్బందికి పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించారు. 18 నుండి 65 సంవత్సరాల వారికి మాత్రమే ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తిస్తుంది. రూ.549 కి రూ.10లక్షలు, రూ.749 లకు రూ.15లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని ఆమె తెలిపారు.



సర్పంచ్ పల్లె ప్రతిమ, సెక్రటరీ గంగుల సంతోష్ తో సహా ఎనిమిది మంది సిబ్బంది ఈ ఇన్సూరెన్స్ సౌకర్యం తీసుకు న్నారు. పెద్దపల్లి మేనేజర్ టి.రాజేష్ ఆధ్వర్యంలో ఐ.పీ.పీ.బి పీ. శ్రీకాంత్, ఐ.బి.సీ ఎస్.శ్రీనివాస్ ఇన్సూరెన్స్ చేయించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తో సహా సిబ్బంది పాల్గొన్నారు.


## హాస్పిటల్ కార్మికులకు వేతనాలు చెల్లించండి

ఉగాది పండగ రోజు పస్తులు ఉన్న కార్మిక కుటుంబాలు

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని ప్రభుత్వ హస్పటల్ లో మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న పేషంట్ కేర్ సెక్యూరిటీ, సానిటరీ సిబ్బందికి రెండు నెలల వేతనాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో హాస్పటల్ సూపరిండెంట్ కు వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించిన అనంతరం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్పిటల్ కార్మికులకు రెండు నెలల బకాయి వేతనాలు విడుదల చేసిందని కానీ కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఉగాది పండుగ రోజు కార్మిక కుటుంబాలు ఉపవాసం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు నెల అంతా కష్టపడి పని చేస్తే ఇచ్చే వేతనం కేవలం రూ.7000 రూపాయలు మా త్రమే నని రూ. 7000 రూపాయలతో కార్మిక కుటుంబాలు ఎలా బ్రతుకుతాయని ప్రశ్నించారు.




ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వం విడుదల చేసిన రెండు నెలల బకాయి వేతనాలు కాంట్రాక్టర్ నుండి ఇప్పించి వచ్చే కొత్త టెండర్లలో కార్మికుల వేతనాలు పెంచాలని అన్ని రకాల సౌకర్యాలు కల్పిం చడంతోపాటు పిఎఫ్ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏల్పుల సురేష్ కార్మికులు చందు, రమ స్వరూప, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి : ఆర్డీవోకు వినతి

**మంథని ప్రభాతవార్త:** రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మంథని ఆర్డిఓ సురేష్ ను బుధవారం రిటైర్డ్ ఉద్యోగులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ముందస్తుగా తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో సురేష్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు సంబంధించినటువంటి గ్రాట్యూటీ, కమ్యూటెషన్ మొత్తం విడుదల చేయాలని వినతి పత్రం సమర్పించారు.



ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ, నాయకులు కె. రామయ్య, కొమురోజు శ్రీనివాస్, కిషన్‌రావు, ఎంఎంరావు, ఎరుకల పోచం, ఖాజా మొయి నుద్దీన్, వెంకట రాజం, తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విశ్రాంతి ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరై తమ మద్దతు తెలిపారు.

## ప్రతి ఒక్క చిన్నారికి పౌష్టికాహారం అందించాలి

కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్

**మంథని రూరల్ ప్రభాతవార్త:** గ్రామంలోని ప్రతి ఒక్క చిన్నారికి అంగన్వాడి సెంటర్ ద్వారా పౌష్టికాహారాన్ని అందించాలని కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసే గట్టయ్య యాదవ్ అన్నారు. బుధవారం మంథని మండలం కన్నాల గ్రామంలో అంగన్వాడి సెంటర్లో పిల్లలకు అందించే పౌష్టిక ఆహార లోపం లేకుండా ఉండాలని ఎగ్ బిర్యానీ ప్రవేశ పెట్టిందన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా పిల్లలకు ఎగ్ బిర్యానీ వడ్డిం చారు.



ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్నారులు అంగన్వాడి సెంటర్ వచ్చి పౌష్టికారా లోపం లేకుండా ఎగ్ బిర్యానీ తినాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, గ్రామ కార్యదర్శి మధుకర్, అంగన్వాడీ ఆయాలు చిన్నారులు పాల్గొన్నారు.

## మంత్రి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

సిసి రోడ్ల పనుల ప్రారంభోత్సవంలో సర్పంచ్ శారద

**రామగిరి ప్రభాతవార్త** మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. బుధవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఈజీఎస్ ఫండ్ కింద ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్ల పనులను సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొయ్యడ పద్మ, రేండ్ల కుమారస్వామి, రొడ్డ విజయ్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కొమురయ్య, రాపెల్లి సత్తయ్య, రేండ్ల మధుసూదన్, కొప్పుల రాజమోళి, సైండ్ల సత్యనారాయణ, బొంకూరి పోచం, తదితరులు పాల్గొన్నారు.




## కోర్టెవా అగ్రిసైన్స్ సంస్థ సేవలు అభినందనీయం

ముత్తారం మండల విద్యాశాఖ అధికారి హరిప్రసాద్

విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త:



కోర్టెవా అగ్రిసైన్స్ (పయనీర్ సీడ్స్) సంస్థ సేవలు అభినందనీయమని ముత్తారం మండల విద్యాశాఖ అధికారి హరిప్రసాద్ కొనియాడారు. వేసవి కాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్య క్షేమం కోసం ప్లాస్టిక్ రహిత ప్రపంచం భావితరాలకు బహుమానం అనే నినాదంతో కోర్టెవా అగ్రిసైన్స్ (పయనీర్ సీడ్స్) సంస్థ ప్రతినిధులు పీఓ ధీరజ్, సూపర్వైజర్ గెల్లు ఓంప్రకాష్, ఫీల్డ్ అసిస్టెంట్ కోటా రాజేశం, నాంపల్లి శరత్ ఆధ్వర్యంలో బుధవారం ముత్తారం మండలంలోని మచ్చుపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వాటర్ బాటిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్ర మాలు ఎంతో ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు. బక్కతట్ల కుమార్ యాదవ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలువేరి జ్యోతి లక్ష్మణ్, ఉప సర్పంచ్ దొంతుల రాకేష్, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సౌఖ్య, ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు సృజన తదితరులున్నారు. అనంతరం సంస్థ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.

## మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి సేవలు

చిరస్మరణీయం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురేందర్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:



మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి మంథని నియోజక వర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మంథని రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి సంతాప సభ కు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రుపట్ల రాంరెడ్డి ఖమ్మంపల్లి సర్పంచ్‌గా, ముత్తారం ఎంపీపీగా, మంథని ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి ఎన్నో సేవలు చేశారని ఆయన చేసిన సేవలు నేటికీ ఈ ప్రాంత ప్రజలు మరిచిపోరని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ రామ్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు ఆయన ఆశయ సాధన కోసం రెడ్డి సంక్షేమ సంఘం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీనియర్ న్యాయవాది మాదాడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాదాడి శ్రీనివాసరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి , రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షుడు ఎంఎస్ రెడ్డి, రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి ఎలుక సత్తిరెడ్డి, నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ బెల్లంకొండ పుల్లారెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు హుండీ లెక్కింపు

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయములోని హుండీ లెక్కింపు గురువారం ఉదయం 11:30 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధికారుల పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు శ్రీలక్ష్మినారాయణ స్వామి దేవాలయ కార్యనిర్వాహణాధికారి ముద్దసాని శంకర్ తెలిపారు. ఆలయ ఆవరణలో నిర్వహించే హుండీ లెక్కింపు కార్యక్రమానికి భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# యువ సబర్మతి యూత్ ఆధ్వర్యంలో టీబీపై అవగాహన కార్యక్రమం

గొల్లపల్లి, ప్రభాతవార్త :
క్షయ వ్యాధి (టిబి) నిర్మూలన దినోత్సవం సందర్భంగా గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టీబీపై అవగాహన కార్యక్రమం పోస్టర్ ను యువసభర్మతి యూత్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం యువ సబర్మతి యూత్ ఆధ్వర్యంలో గొల్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టీబీ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, టీబీ వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సరైన చికిత్సతో టీబీ పూర్తిగా నయం అవుతుందని, టీబీ రహిత సమాజం కోసం అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత



చేపడుతున్న ఇలాంటి అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, ఎల్బుల రాము, బోడపట్ల రాజ్ కుమార్, కాల్వ మధుకర్, ఎనగందుల గణేష్, తమ్మనవేని సంతోష్, బక్కశెట్టి లవన్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల్ని పరిష్కరించాలి

ధర్మపురి, ప్రభాతవార్త:



పెన్షనర్ల సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించాలంటూ ధర్మపురికి చెందిన పెన్షనర్లు బుధవారం నిరసన వ్యక్తం చేస్తూ, తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందించారు. ధర్మపురికి చెందిన పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇందారపు బందయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ పొందిన అనంతరం గౌరవప్రదంగా జీవించడానికి పెన్షన్ అనేది ఒక ఆధారమని అన్నారు. ప్రభుత్వం పెన్షనర్ల ప్రయోజనాలపై పరిమితులు విధించేందుకు వాలిడేషన్ చట్టం ప్రవేశ పెట్టడం, పెన్షనర్ల మధ్య వర్గీకరణ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చర్చలకు దారితీస్తుందని అన్నారు. పెన్షనర్ల హక్కులను కాపాడుకోవడం కోసం మార్చి 25న బ్లాక్ డే గా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల్ని పరిష్కరించాలి

ధర్మపురి, ప్రభాతవార్త



పెన్షనర్ల సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించాలంటూ ధర్మపురికి చెందిన పెన్షనర్లు బుధవారం నిరసన వ్యక్తం చేస్తూ, తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందించారు. ధర్మపురికి చెందిన పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇందారపు బందయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ పొందిన అనంతరం గౌరవప్రదంగా జీవించడానికి పెన్షన్ అనేది ఒక ఆధారమని అన్నారు. ప్రభుత్వం పెన్షనర్ల ప్రయోజనాలపై పరిమితులు విధించేందుకు వాలిడేషన్ చట్టం ప్రవేశపెట్టడం, పెన్షనర్ల మధ్య వర్గీకరణ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తు న్నట్లు చర్చలకు దారితీస్తుందని అన్నారు. పెన్షనర్ల హక్కులను కాపాడుకోవడం కోసం మార్చి 25న బ్లాక్ డే గా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షన్ కు కోతలు పెట్టే చట్టాన్ని ఉపసంహరించాలి

పెన్షనర్స్ సంఘాల నిరసన ప్రదర్శనలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:
పెన్షన్ కు కోతలు పెట్టే చట్టాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు పెన్షన్ ర్స్ నిరసన దీక్ష, ప్రదర్శన నిర్వహించి, ప్రధాన మంత్రికి అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత ద్వారా వినతి పత్రం పంపారు. టి. పి. సి. ఏ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి పి. సి. హన్మంత్‌రెడ్డి, కోశాధికారి గౌరి శెట్టి విశ్వ నాథమ్, ఎం. డి. యాకూబ్, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఎస్. జి. పి. ఏ. టి. జిల్లా అధ్యక్షులు పూసాల అశోక్ రావు, వివిధ మండలాల పెన్షనర్లు పాల్గొ న్నారు.

## దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగంపై దాడి

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్



**చందుర్తి ప్రభాతవార్త:** దళిత క్రైస్తవులపై వెలువడిన సుప్రీంకోర్టు తాజా తీర్పును వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ తీర్పు భారత రాజ్యాంగ మూల స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. ఇది కేవలం ఒక తీర్పు మాత్రమే కాదు అణగారిన వర్గాల హక్కులపై నేరుగా దాడని విమర్శించారు. ఆర్టికల్ 14, 15, 25లు స్పష్టంగా సమానత్వం, వివక్ష నిషేధం, మత స్వేచ్ఛను హామీ ఇస్తుంటే, మతం మార్చుకున్న కారణంగా దళిత క్రైస్తవులను ఎస్సీ హక్కుల నుంచి దూరం చేయడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని అన్నారు. "మతం మార్చుకుంటే హక్కులు పోతాయా? లేక రాజ్యాంగం కేవలం కొన్ని మతాలకు మాత్రమేనా?" అంటూ ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రస్తావించినట్లుగా, కారంచేడు, చుండూరు వంటి ఘటనలు మత మార్పిడి జరిగినా కుల వివక్ష ఇంకా కొనసాగుతూనే ఉందని నిరూపిస్తున్నాయన్నారు.

## 7వ రోజు వైభవంగా పూజలు

వేములవాడ, ప్రభాతవార్త:
శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో 7వ రోజు పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల స్వామివారికి పంచోపనిషత్తు విధానంలో అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ రామచంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు ఘనంగా నిర్వహించారు. అలాగే పుణ్యవచనం, యాగ శాల ప్రవేశం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట వంటి యాగశాల కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సీతారామ చంద్రస్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట నిర్వహించారు. కన్యదాతలుగా మరింగంటి విజయ సారథి కర్త దంపతులు పాల్గొనగా, వేద పండితులు ఆచార్యులుగా వ్యవహరించారు. శ్రీ రామ నవరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు రామయణ పారాయణం, శ్రీ రామ గీత, ఆధ్యాత్మిక రామాయణ పారాయణాలను ఏకాంతంగా నిర్వహించారు. 4:30గంటలకు శంకరమఠంలో రామాయణ ప్రవచనం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలకు గర్వకారణం

గురుకులాల్లో సీట్లు సాధించిన విద్యార్థులు

మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సుల్తానాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు టీజీ సెట్ 2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచి గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించడం పట్ల మండల విద్యాధికారి శ్రీ ఆరెపల్లి రాజయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల బాలికలు సుల్తానాబాద్‌కు చెందిన విద్యార్థి కండె రిత్విక్, శాస్త్రి నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి మారుపాక శ్రేష్ఠ నిర్వాణ, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని చింతల అనన్యలను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే వారి విజయానికి కృషి చేసిన సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ప్రశంసించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు తోట దివాకర్ మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన ఈ విజయాలు ఎంతో గర్వకారణమని తెలిపారు.



# ధర్మపురి వార్త

## గురుకులలో సీటు సాధించిన కళ్యాణి స్కూల్ ఆణిముత్యాలు

బుగ్గారం ప్రభాతవార్త :




బుగ్గారం మండల కేంద్రంలోని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నాలుగవ తరగతి చదువుకుంటున్న విద్యార్థినిలు జక్కుల ఆర్తి బుగ్గారం, కత్తెరపాక యశ్వి శేఖల్ల, గురుకుల ఎంట్రన్స్ ఎగ్జామ్స్ లో సీటు సాధించి వారి సత్తా చాటారు. విద్యార్థులను కరస్పాండెంట్ ఎండి అబ్దుల్ రహమాన్, ప్రిన్సిపాల్ వంజాల తిరుపతి ఉపాధ్యాయులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కోలాహలంగా ఎడ్లబండ్ల పోటీలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మండలంలోని వెనుగుమట్ల, బొంకూర్ గ్రామాల్లో మూడవ రోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల పోటీలు కోలాహలంగా నిర్వహించారు. ఈ పోటీలను గ్రామ సర్పంచులు నక్క స్రవంతి జమలాకర్, ముల్కల శిరీష శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. పోటీల్లో షేక్ అయాన్ (తిరుమలాపూర్) ప్రథమ బహుమతి సాధించగా ఆలయం తరఫున మూడు గ్రాముల బంగారం అందజేశారు. కొక్కెర రంజిత్ రావు (రాపల్లి) ద్వితీయ బహుమతి గెలుచుకుని రెండు గ్రాముల బంగారం దాత నాదెం ప్రియాంక మనోహర్ అందజేసిన బహుమతిని అందుకున్నారు. మూడవ స్థానంలో నిలిచిన మాదాసు చంద్రయ్య (చర్లపల్లి)కు దాత నేరెళ్ల పద్మ చంద్ర గౌడ్ మూడు తులాల వెండి బహుమతిగా అందజేశారు. ఈ పోటీలను వీక్షించేందుకు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. విజేతలకు ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లాల రామ్ గోపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచులు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## రామాలయానికి నృసింహాలయ పక్షాన పట్టు వస్త్రాలు సమర్పణ

ధర్మపురి, ప్రభాతవార్త

శ్రీరామనవమి రోజు నిర్వహించనున్న సీతారాముల కళ్యాణోత్సవం కోసం కరీంనగర్ జిల్లాలోని ఇల్లంతకుంట రామాలయానికి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పక్షాన పట్టు వస్త్రాలు, తలంబ్రాలను దేవస్థానం ఈవో శ్రీనివాస్ బుధవారం సమర్పించారు. సీతారాముల కళ్యాణం కోసం ఆనవాయితీగా దేవస్థానం పక్షాన సమర్పించినట్లు ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



# కొబ్బరికాయతో పూజా సామాగ్రి విడదీయడమే వివాదమా ?

- ◆ముంచుకొస్తున్న చిన్న జయంతి
- ◆31తో ముగుస్తున్న దుకాణాల కాలపరిమితి
- ◆కొత్త టెండర్లకు ఆసక్తి చూపని వైనం
- ◆మూడోసారి ముచ్చటగా వాయిదా పడ్డ కొండగట్టు టెండర్లు
- ◆ఈనెల 30న మళ్లీ టెండర్ల ప్రక్రియ
- ◆భారీగా తగ్గనున్న అంజన్న ఆదాయం ?
- ◆కొలిక్కి రాకపోతే దేవస్థానం ఆధ్వర్యంలోనే వ్యాపారాలు?



**మల్యాల/ప్రభాతవార్త:** తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వివిధ దుకాణాల నిర్వహణకు ఏప్రిల్ ఒకటి నుండి ఏడాది పాటు హక్కులు కల్పించడం కి నిర్వహిస్తున్న టెండర్ల కథ రోజుకో మలుపు తిరుగుతుంది, ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడ్డ టెండర్లను కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేయగా, టెండర్ దారులు కనీసం ఒక్క డీడీ కూడా సమర్పించకపోవడంతో బుధవారం టెండర్ల ప్రక్రియ నిలిచిపోయింది, దీంతో అధికారులు ముచ్చటగా మూడోసారి టెండర్లను వాయిదా వేసి తిరిగి ఈనెల 30న నిర్వహిస్తామని వెల్లడించారు, కొండగట్టు ఆలయం లో 14 రకాల దుకాణాల నిర్వహణకు ఫిబ్రవరి 18 టెండర్ల నిర్వహించగా నిబంధనలను మార్చాలని, జీఎస్టీ తొలగించి దుకాణాల నిర్వహణ రెండు సంవత్సరాల కాలపరిమితి చేయాలని వ్యాపారులు ముందుకు రాలేదు, దీంతో అధికారులు మార్చి 18 కి టెండర్లు వాయిదా, దానికి కూడా టెండర్ దారులు ముందుకు రాలేదు, దీంతో కరీంనగర్ ఎండోమెంట్ అసిస్టెంట్ కార్యాలయంలో జరపాలని నిర్ణయించినప్పటికీ, డీడీలు అందకపోవడంతో మళ్లీ ఈ నెల 30 కి వాయిదా వేశారు, ఇదిలా ఉండగా, ఇప్పుడు నిర్వహిస్తున్న దుకాణాలకు ఈ మార్చి 31 కాలపరిమితి ముగిసిపోతుంది, ఈలోగా కొత్త టెండర్లు నిర్వహించి వచ్చే ఏప్రిల్ ఒకటి నుండి హక్కులు ఆలయ అధికారులు కల్పించాల్సి ఉంటుంది, టెండర్ల ప్రక్రి మూడోసారి వాయిదా పడడం, గడువు సమీపిస్తుండడం అధికారులకు సవాల్ గా మారింది, ముఖ్యంగా హనుమాన్ చిన్న జయంతి ఏప్రిల్ 1 నుండి 3 వరకు ఘనంగా ఉత్సవాలు జరిగేందుకు ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో, ఆలయ పరిధిలో దుకాణాల టెండర్ల వ్యవహారం కొలిక్కి రాకపోవడం, జయంతికి వచ్చే భక్తులకు ఎఫెక్ట్ కానుంది, ఇదిలా ఉండగా,అయితే కొబ్బరికాయల దుకాణంలోనే ఇప్పటివరకు కొనసాగుతున్న పూజా సామాగ్రి అమ్మకాలను వేరు చేసి పూజా సామాగ్రి దుకాణానికి కూడా టెండర్ నిలవడం ఇక్కడ వివాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది, ఈ చిక్కుముడి వలన కొండ టు టెండర్ల ప్రక్రియ వాయిదా పర్వం కొనసాగుతుందని ప్రచారం జరుగుతుంది, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో పాత పద్ధతిలోనే టెండర్లను జరిపేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారని తెలిసింది, జయంతి సమయం, దుకాణాల టెండర్ల వ్యవహారం ఒకేసారి రావడం అధికారులకు ఇబ్బందిగా మారింది, కాదా మూడుసార్లు వాయిదా వేయడం వ్యాపారులపై చేయిగా నిలవడం గత్యంతరం లేక టెండర్లలో ఆలయానికి భారీగా ఆదాయం కోల్పోయే పరిస్థితి ఉందని పలువురు భక్తులు అభిప్రాయపడుతున్నారు.

# రేపే రాములోరి కళ్యాణానికి.. ముస్తాబైన ఇల్లందకుంట దేవస్థానం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** విశ్వంలో చిన్న, పెద్ద తేడాలు లేకుండా భగవంతుడిని నమ్మే ప్రతి ఒక్క భక్తుడికి అత్యంత ముఖ్యమైన పండుగ శ్రీరామనవమి, ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. శ్రీ రాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో త్రేతాయుగంలో జన్మించాడని, పురాణాలు శాస్త్రాలు చెబుతున్నాయి. ఆయన జన్మదినమును ప్రజలు పండుగగా జరుపుకోవడమే శ్రీరామనవమి విశిష్టత. 14సంవత్సరాల అరణ్యవాసం, రావణ సంహారం అనంతరం శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడయ్యాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని ప్రతీతి. సీతరాముల కళ్యాణం కూడా ఈ రోజునే జరిగిందని పురాణాలు చెబుతున్నాయి.భక్తరామదాసు చెరసాలలో ఉండిపోవడంతో పూర్వం సీతరాముల కళ్యాణము మార్గశిర శుద్ధ పంచమినాడు జరిగినట్లుగా తెలుస్తోంది. తాను చెరసాల నుంచి తిరిగి వచ్చాక చైత్రశుద్ధ నవమినాడు శ్రీరామ చంద్రుని పుట్టినరోజు వేడుకలు, కళ్యాణ వేడుకలు ఒకేసారి జరిపించారు. సీతరామ కళ్యాణం, రాముడు రావణున్ని సంహరించి అయోధ్యకు తిరిగి వచ్చింది. శ్రీరామనవమి నాడే. ఆ మరునాడు దశమి శ్రీరామ పట్టాభిషేకం జరిగిందని శాస్త్రాలలో చెబుతున్నారు. కొదండ రామ కళ్యాణాన్ని చూసేందుకు మనమే కాదు.. సకల లోకాల దేవతలు దివి నుంచి భువికి దిగివస్తారంటా.. శ్రీరాముని దివ్య దర్శనం మహానీయంగా నేత్రపరవంగా పట్టాభిషేక సమయాన తిలకించి, పులకితులవుతారు. శ్రీరాముడు సత్యపాలకుడు ధర్మాచరణ తప్పనివాడు. ఏకపత్ని వ్రతుడు, పితృ, మాతృ, భాతృ, సదాచారం, నిగ్రహం, సర్వ సద్గుణాలు మూర్తీవించిన దయార్త హృదయుడు.. శ్రీరామ నవమి రోజున సీతరాముని, లక్ష్మణ, భరత, శతృఘ్న, ఆంజనేయ సమేతంగా ఆరాధించి, వడపప్పు పానకము నైవేద్యంగా సమరి ్పంకుంటారు. శ్రీ రాముని క్షేత్రాలలో అత్యంత వైశిష్ట ప్రాధాన్యత ప్రాశస్త్యము గల క్షేత్రం అపరఅయోధ్యగా పిలువబడుతున్న కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి దివ్యక్షేత్రం శ్రీరామనవమి వేడుకలకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఈ నెల 27వ తేది శుక్రవారం నాడు రాములోరి కళ్యాణానికి కరీంనగర్, పెద్దపల్లి, హన్మకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుండి అధిక సంఖ్యలో రాములవారి భక్తులు తరలిరానున్నారు.

**-బస్ సౌకర్యం.. మహాఅన్నదానం.. వైద్య సౌకర్యాలు.. ఏర్పాట్లు పూర్తి.**

ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి కళ్యాణోత్స వాలలో భాగంగా హుజురాబాద్, పర్కాల, పెద్దపల్లి, కరీంనగర్, హన్మకొండ ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఆలయం వరకు అధికారులు ఏర్పాట్లు చేసారు. ఇది ఇలా ఉండగా.. కళ్యాణానికి వచ్చి భక్తుల కోసం సుమారు 50వేల మందికి, మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి జమ్మికుంట రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతియేట నిర్వహించి నట్లుగానే అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. దాతలు వేసవితాపాన్ని తట్టుకునేందుకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

**-పట్టు వస్త్రాలు.. ముత్యాల తలంబ్రాలు..**

ఉత్తర తెలంగాణలోనే అపర అయోధ్యగా పిలువబడుతున్న ఇల్లందకుంట సీతరామచం ద్రస్వామి ఆలయంలో శుక్రవారం జరుగనున్న రాములోరి కళ్యాణ మహోత్సవానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా, ఆలయ కమీటీ చైర్మన్ ఇంగిలే రామరావు, ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నట్లు ఆలయ ఈవో సుధాకర్ తెలిపారు.

**-గట్టి పోలీస్ బందోబస్తు..**

కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి దేవస్థానానికి జరిగే కళ్యాణ మహోత్సవం శుక్రవారం రోజు ఎక్కడ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ అలం అధేశాలతో హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో సుమారు 300 మంది పోలీసులు, ఒక డిఎస్పి, ఇద్దరు ఎసిపిలు, ఐదుగురు సిఐలు, 10మంది ఎస్సైలతో గట్టి భద్రత ఏర్పాట్లుచేసి, ట్రాఫిక్ నిబంధనలు అమలు జరిగే విధంగా గట్టి భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో చుట్టుపక్కల సీసీ రోడ్ల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**-బుధవారం ప్రారంభమైన ఉత్సవాలు..**

రాములోరి కళ్యాణోత్సవాలలో భాగంగా బుధవారం ఆలయ ప్రధాన పూజరులు శేషం వంశీధరచార్యులు, మనికొండ నవీన్‌శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ఆయన పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ఈవో కె సుధాకర్ సమక్షంలో కళ్యాణ వేడుకలకు అంకుర్పారణ పూజలు నిర్వహించారు. రాములోరి కళ్యాణోత్సవ తలంబ్రాలు కలిపేందుకు అనేక ప్రాంతాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, ముత్యాల తలంబ్రాలను వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య కలిపి స్వామివారికి స్వచ్ఛమైన పసుపు కొమ్ములతో దంచి పొడిని తయారుచేసారు.





# సేంద్రియ పద్ధతితో అధిక దిగుబడులు

**◗జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** రైతులు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసినప్పుడే అధిక రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం ధర్మారంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల తయారీ కేంద్రంను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గరిమ అగర్వాల్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు రైతులకు మద్దతుగా నిలుస్తు న్నాయన్నారు. జిల్లాకు 9 బయో ఇన్ ఫుట్ రిసోర్స్ సెంటర్ (బీఆర్సీ) సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు తయారీ కేంద్రాలు) మంజూరు చేసిందని వెల్లడించారు. ఒక్కో కేంద్రానికి రూ.లక్ష అందజేసిందని తెలిపారు. ఆయా కేంద్రాల్లో సేంద్రియ ఎరువులు, కషాయాలు ఆవు పేడ ఇతర పదార్థాలతో సిద్ధం చేసిన వాటిని రైతులు సాగులో వినియోగిం చుకునేందుకు తోడ్పాటు అందించేందుకు,ఈ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు. రైతులు తమ పరిధిలోని సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తి తయారీ కేంద్రాలు సందర్శించి సాగులో ఆయా ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ ఆర్థికంగా భరోసా ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ వరలక్ష్మి, సర్పంచ్ మిర్యాల్కర్ బాలాజీ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యమే పరమావధి

- ⬟ ప్రముఖ సినీనటి మెహరీన్ పీర్జా
- ⬟డాల్ఫిన్ హాస్పిటల్ ప్రారంభోత్సవం
- ⬟అంకితభావంతో సేవలందిస్తాం
- ⬟హాస్పిటల్ డైరెక్టర్ ల బృందం

**కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:**





ప్రజా ఆరోగ్యమే పరమావధిగా వైద్యులు అంకితభవంతో పనిచేయడం అభినందనీయమని ప్రముఖ సినీనటి మెహరీన్ పీర్జాడ అన్నారు. వైద్యరంగంలో పేరెన్నికగన్న డాల్ఫిన్ హాస్పిటల్ రెండవ బ్రాంచ్ ను బుధవారం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు, పిల్లల సమగ్ర ఆరోగ్య సంరక్షణకు అంకితమైన ఆధునిక వైద్యసంస్థ డాల్ఫిన్ హాస్పిటల్స్ ను తన చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. హాస్పిటల్ నిర్వాహకులు మాట్లాడుతూ తమ హాస్పిటల్ ద్వారా కరీంనగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక, నాణ్యమైన, అందుబాటు ధరలో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. హాస్పిటల్ లో అత్యాధునిక నియోనేటల్ ఐసీయూ, పీడియాట్రిక్ ఐసీయూ, సంపూర్ణ స్త్రీరోగ, ప్రసూతి సేవలు, హై రిస్క్ గర్భధారణల నిర్వహణ, పిల్లల ప్రత్యేక వైద్య సేవలు, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, నిర్ధారణ సౌకర్యాలు, అన్ని ఒకే చోట 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఆసుపత్రి ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత ఓపి అందించారు. సినీ నటి మెహరీన్ పీర్జాడ డ్యాన్స్ చేసి, పాటలుపాడి అందరిని ఆకట్టుకున్నారు. ఆసుపత్రి ప్రారంభోత్సవ వేడుక సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, హాస్పిటల్ డైరెక్టర్ లు డా.బి.రమేష్, డా.సురేష్ కుమార్, డా.ప్రశాంత్ రెడ్డి, డా.హృదయ్ రంజన్, డా. హర్ష, డా. లక్ష్మి ప్రసన్న, ఏఓ శేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

# మనిషిని మూర్ఖంగా మారుస్తుంది మూఢ నమ్మకం....

## .ప్రజలు మూఢనమ్మకాలపై చైతన్యవంతులు కావాలి...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త*

;జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న సంఘటనలు,యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు గ్రామంలో చేతబడి,బాణామతి జరుగుతుందని గ్రామానికి కీడు సోకిందని గ్రామ ప్రజలందరూ ఊరు విడిచి గ్రామ పొలిమేరలో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం గ్రామంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ, గ్రామ సర్పంచ్ శ తోట కవిత లక్ష్మణ్ సారథ్యంలో గండ్రపల్లి గ్రామంలో చేతబడి,బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వరుణ గ్రామ సర్పంచ్ తోట కవితా లక్ష్మణ్ మాట్లాడుతూ చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. మూఢనమ్మకం మనిషిని మూర్ఖంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరచడం జరిగిందన్నారు.వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు అందజేశారు.హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణోగ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుందనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడదెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. బయటికి వెళ్లినప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్, వైద్యాధికారి డాక్టర్ వరుణ, డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటరు అడిదెల మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాము, ఏఎన్ఎం మణెమ్మ, దీపిక ఆశా, కారోబార్ పురషోత్తంరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ లో పెన్షనర్ల గర్జన

## -- వీధులకెక్కిన విశ్రాంత ఉద్యోగులు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రతిపాదించిన నూతన చట్టంతో పెన్షనర్లకు నష్టం కలిగిస్తుందని, ఈ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని పెన్షనర్ల భవనం నుండి రిటైర్డ్ ఉద్యోగులు కొత్త చట్టానికి వ్యతిరేకంగా నల్ల రిబ్బన్లు ధరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహశీల్దార్ నరేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల, పెన్షనర్ల ప్రయోజనాలను కాపాడే చట్టాలను చేయాల్సిన ప్రభుత్వాలే వారి ప్రయోజనాలకు భంగం కలిగించే వాలిడేషన్స్ చట్టం తీసుకురావడం దారుణం అన్నారు. వ్యాలిడేషన్ బిల్లు చట్టంగా మారడం లక్షలాదిమంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు పెనుభూతంలా మారిందని అన్నారు. పెన్షనర్ల ప్రయోజనాలకు గొడ్డలి పెట్టు లాంటి చట్టాన్ని తీసుకురావడం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం ద్వారా పెన్షనర్లను రెండు వర్గాలుగా విభజించడం శోచనీయమని వారన్నారు. 2026 జనవరి 1వ తేది కంటే ముందు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఎలాంటి వేతనము పెంపు లేకపోవడం, కరువు భత్యాన్ని నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. కేవలం వారు రిటైర్ అయిన రోజు ఉన్న పెన్షన్ మాత్రమే చెల్లించే విధంగా నిబంధనలు రూపొందించటం పెన్షనర్ల అస్తిత్వానికి ముప్పు వాటిల్లుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వైద్య లక్ష్మయ్య, కార్యదర్శి గంజి జయవర్ధన్, కోశాధికారి దుర్గాజి, కన్నం ప్రభాకర్, గాజుల చారుదత్తు, గుంటి రాజయ్య, జున్నుతుల రాంరెడ్డి, మాడిశెట్టి నర్సయ్య, పిల్లల లక్ష్మినారాయణ, గణపతి రెడ్డి, కాసర్ల శ్రీహరి, ఇలాసాగరం వీరస్వామి, విష్ణుదాసు గోపాల రావు, వేల్పుల రత్నం, కొన్ని రాజిరెడ్డి, సొల్లు సారయ్య, తిరుపతి రెడ్డి, కొమురయ్య పాల్గొన్నారు.




# మిన్నంటిన డంపింగ్ యార్డ్ వ్యతిరేక దీక్షలు

## -- 3వ రోజుకు చేరిన దీక్ష

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణ శివారులోని గణేష్ నగర్ సిర్సపల్లి గ్రామాల శివారులో ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని కోరుతూ డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటి ఆధ్వర్యంలో బుధవారం మూడవ రోజు దీక్ష జరిగింది. ఈ దీక్షకు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, సిర్సపల్లి మహిళలు, రైతు ప్రజా సంఘాల జెఏసి జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు, వివిధ పార్టీల నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కరీంనగర్ - వరంగల్ కార్పొరేషన్లతో పాటు 9 మున్సిపాలిటీల చెత్తను హుజురాబాద్ లో వేయడానికి సంకల్పించిన డంపింగ్ యార్డ్ ప్రాజెక్టును ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతంలో నివసించే ప్రజలకు, జంతువులకు, పక్షులకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. నీటి కాలుష్యం వల్ల ప్రజలు అనేక వ్యాధుల బారిన పడతారని, దీంతో ఈ ప్రాంతంలో ప్రజలు జీవించలేక పోతారని అన్నారు. ఇతర ప్రాంతాల్లో ప్రజలు వద్దు అన్న డంపింగ్ యార్డ్ ను హుజురాబాద్ లో జనవాసాల మధ్య ప్రజలకు నష్టం కలిగే రీతిలో ఉన్నప్పటికి ప్రభుత్వం, నాయకులు ఎందుకు ఆలోచించడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పునరాలోచించి డంపింగ్ యార్డ్ ఏర్పాటును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సిర్సపల్లి గ్రామ మహిళలు, నాయకులు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ జక్కని నరేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ మూడవరోజు దీక్షలో సాధుల రవీందర్ బాబు, కొలిపాక సమ్మయ్య, గోస్కుల వెంకటయ్య, రామ్ రాజేశ్వర్, వేల్పుల ప్రభాకర్, లక్ష్మణమూర్తి, సొల్లు బాబు, తాళ్లపెల్లి రమేష్, చందుపట్ల జనార్ధన్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు లక్ష్మయ్య, గంజి జయవర్ధన్, దుర్గాజీ, మాడిశెట్టి నర్సయ్య, రాజిరెడ్డి, సారయ్య, డాక్టర్ శేఖర్, బత్తుల రాజలింగం, నర్ర రామ్ రెడ్డి, సందెల వెంకన్న, ఇంద్రసేనారెడ్డి, అఖిలపక్ష కమిటి నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, కటుకూరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లుపై హర్షాతిరేకాలు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు పట్ల హుజురాబాద్ పట్టణంలో న్యాయవాదులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోర్టు గేటు ముందు సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ బిల్లు వల్ల న్యాయవాదుల



హక్కులు కాపాడబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది, టిపిసిసి లీగల్ సేల్ జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ, సీనియర్ న్యాయవాదులు ముక్కెర రాజమౌళి, యతిపతి అరుణ్ కుమార్, నూతల శ్రీనివాస్, కనుక దేవయ్య, బండి. రమేష్, శివరామ కృష్ణ, మోలుగురి విక్రమ్, ముషం మోనిక, కే. సౌమిత్ర, ఎండి. యాస్మిన్, పత్తిపాక నాగరాజు, జి. హరిహరన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి

*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

తల్లాడలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ప్రారంభించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ టి.కరుణాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.



మండలంలో వేలాది ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశారని, కొనుగోలు కేంద్రాలు లేకపోవటంతో దళారులు రంగంలోకి దిగి, రైతులను మోసం చేస్తున్నారని, మార్క్‌ఫెడ్ ద్వారా 2300 రూపాయలకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, కోటిరెడ్డి, నర్సిరెడ్డి, మురళీ రామారావు తదితరులు వినతిపత్రం అందజేశారు.

# తల్లాడలో రిటైర్డ్ ఉద్యోగులు నిరసన ర్యాలి

*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం మంజూరు చేయాల్సిన నిధులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు సంఘం కార్యాలయం నుండి నల్లబ్యాడ్జిలు ధరించి, నిరసన ప్రదర్శనతో తహశీల్దార్ కార్యాలయానికి



చేరుకుని డిప్యూటి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. పార్లమెంట్‌లో చేసిన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, లెక్చరర్లకు రావాల్సిన బకాయిలు సకాలంలో చెల్లించకపోవడంతో ఆందోళనతో మృతిచెందిన సంఘటనలు కూడా ఉన్నాయని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిటైర్ట్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బెనిఫిట్స్‌ను మంజూరు చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు కుంచం రామకృష్ణారావు, మండేపూడి లక్ష్మయ్య, భీరెడ్డి తిరుపతిరెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, దాదా సాహెబ్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, సుతారి లలిత, దగ్గుల కాంతారెడ్డి, మేకల అనసూర్య, శీలం మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# ప్రేమ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

యుక్త వయస్సు బాలికలు ప్రేమ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సిడిపిఓ నిర్మలా జ్యోతి విజ్ఞప్తిచేశారు. బుధవారం రైతు వేదికలో మానవ అక్రమ రవాణా అనే విషయంపై అంగన్‌వాడీ సిబ్బందికి



అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజల్వన చేసిన అనంతరం మాట్లాడుతూ ఎన్ని బాధలు ఉన్నా అధిగ మించి జీవితాలను ముం దుకు తీసుకెళ్ళాలని సమస్యలుంటే అంగన్ వాడి సిబ్బంది దృష్టికి తీసుకురావాలని, ఏదైనా ఆపద ఉంటే టోల్ ఫ్రీ నెం. 100, 1098, 1930లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఓ బలరామకృష్ణ, వైద్యులు, సూపర్‌వైజర్లు రోజా, సత్యవతి, రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబుకు 5 రోజుల జైలు శిక్ష

గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



మందు బాబుకు 5 రోజుల జైలు శిక్ష పడిందని గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. వన్ టౌన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 11 మందిని బుధవారం కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన ఒకరికి 5 రోజుల జైలు శిక్ష, 2500 జరిమానాను కోర్టు ఖరారు చేసిందని పేర్కొన్నారు. మిగిలిన 10 మందికి కలిపి 20000 జరిమానా విధించినట్లు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ఒక వేళ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితో జరిమానాతోపాటు శిక్షలు పడుతాయని సీఐ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పోస్టుల భర్తీకి 28న వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి మార్చి 28న వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయని పేర్కొన్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఆసుపత్రుల్లో గైనకాలజీ, ఆప్తామాలజిస్ట్, రేడియాలజీ, ఆర్థోపెడిషియన్ మరియు సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (వీదీదీళీ) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల వైద్యులు తమ బయోడేటాతో పాటు అన్ని విద్యార్హతల అసలు ధృవీకరణ పత్రాలు, ఒక సెట్ జిరాక్స్ ప్రతులతో హాజరుకావాలని సూచించారు. ఎంపికైన సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని తెలిపారు. ఇతర వివరాల కోసం 8499061999 లేదా 9492457809 నంబర్లలో సంప్రదించాలని సూపరింటెండెంట్ కోరారు.

## ఉద్యమకారులం ప్రభుత్వంతో ఉంటాం ..సంక్షేమ బోర్డుసాధిస్తాం



ఓదెల, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉండగా అదే పేరుతోనెల క్రిందట రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్రకన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఓదెల రైల్వే గేట్ దగ్గర ప్రెస్ మీట్ నిర్వహించారు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉండగా ఇదే పేరుతో డూప్లికేట్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మార్చ్30వ తారీకు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నారు నిజమైన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కు డూప్లికేట్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పేరుతో అసెంబ్లీ ముట్టడికి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు ఇది గమనించ గలరని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర కన్వీనర్ జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్ చర్లపల్లి సురేష్ గౌడ్ రాష్ట్ర కోఆర్డినేట్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొమురయ్య యాదవ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చర్లపల్లిసురేష్ గౌడ్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యాయులు జున్నుగారి సుధాకర్ జిల్లా ఉప అధ్యక్షులు జంగం కొమురయ్య నరసింహారెడ్డి జిల్లా కార్యదర్శి కొల్లూరి రాజేశం జిల్లా ఉపాధ్యక్షులు కందుల అశోక్ పటేల్ సంయుక్త కార్యదర్శి అమ్ముల బిక్షపతి గుండేటి కృష్ణస్వామి తుంగాని అశోకు తప్పు మోహన్ రెడ్డి రాజిరెడ్డి కర్ర శ్రీనివాస్ రెడ్డి నాయకులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## సురక్షిత డ్రైవింగ్ అలవాట్లతోనే ప్రాణ రక్ష

పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** సురక్షి త డ్రైవింగ్ అలవాట్లతోనే ప్రాణలకు రక్షణ అని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి అన్నారు. బుధవారం రామగుండం రైల్వే స్టేషన్ వద్ద 'అరైవ్ అలైవ' ఫేజ్ 3 కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలను పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని సూచించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, అతివేగంతో వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటివి ప్రాణాపాయానికి దారితీస్తాయని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటిస్తూ పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై సంధ్యారాణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టుల చుట్టూ తిరగకండి.. లోక్ అదాలత్‌లో రాజీ పడండి

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కోర్టుల చుట్టూ తిరగకండి.. లోక్ అదాలత్‌లో రాజీ పడండి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన ఛాంబర్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ భవానితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంచాల సునీత మాట్లాడుతూ పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా కక్షి దారులు ఉచితంగా సత్వర న్యాయం పొందవచ్చని, రాజీ మార్గమే రాజమార్గమని తెలిపారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు, ఆస్తి విభజన, కుటుంబపరమైన తగాదాలు, వైవాహిక జీవిత సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ మరియు రోడ్డు ప్రమాదాల కేసులను ఇరుపక్షాల సమ్మతితో ఇక్కడ పరిష్కరించుకోవచ్చని వివరించారు. రాజీ కుదిరితే గతంలో చెల్లించిన కోర్టు రుసుమును కూడా తిరిగి చెల్లిస్తామని పేర్కొన్నారు. చిన్న చిన్న కారణాలతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దని, సమస్యల పరిష్కారానికి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదించాలని సూచించారు.

## ఆధునిక విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల్లో కొత్త ఉత్సవాన్ని నింపా

రామగిరి ప్రభాతవార్త



విజ్ఞానం మరియు ఆవిష్కరణలకు అంకితమైన గ్లోబల్ సైన్స్ ఫేర్ !! స్పేస్ ఎగ్జిబిషన్ 2026 కార్యక్రమంతో ఆధునిక విజ్ఞాన ప్రదర్శనతో విద్యార్థుల్లో కొత్త ఉత్సవాన్ని నింపా యని ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. శ్రీనివాస్ అన్నారు. బుధవారం రామగిరి మండలం పన్నూరు లోని సాయిరాం గార్డెన్స్ లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో గ్లోబల్ సైన్స్ ఫేర్!! స్పేస్ ఎగ్జిబిషన్ 2026 కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి మరియు ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. రీ।లితితీళీ (ఎడ్యూ సైన్స్ ఎడ్యుకేషన్ పార్ట్నర్) సహకారంతో మరియు ఇస్రో (।శీళివీ) భాగస్వామ్యంతో నిర్వహించగా ఒక విశాల విజ్ఞానోత్సవంగా రూపుదిద్దుకుని, వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల నుండి దాదాపు 3000 మందికి పైగా విద్యార్థులు పాల్గొని సందర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇస్రో శాస్త్రవేత్త డా. ఆర్. శ్రీనివాస్,ఆర్ జి త్రీ జిఎం. సుంకర మధుసూదన్ , మండల విద్యాధికారి ఎ.కొమురయ్య, కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి, పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమాన్ని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం అత్యంత సమర్థవంతంగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మొట్ట మొదటి సారి నిర్వహించడం విశేషమని, ముఖ్యంగా,ఈ ఎగ్జిబిషన్‌లో ప్రధాన ఆకర్షణగా"స్పేస్ ఆన్ వీల్స్" బస్, ఇది విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుందన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్ శంకర్‌కు ఘన సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన గర్రెపల్లి శంకర్‌ను బుధవారం ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో న్యాతరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ బోర్డులో పాత విధానంలోనే నిర్వహించాలి

విజిలెన్స్ కేసులు త్వరగా విచారించాలి

స్ట్రక్చర్ కమిటీ నిర్ణయాలను వెంటనే అమలు చేయాలి

ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

ర్యామగిరి ప్రభాతవార్త



సింగరేణిలో మెడికల్ బోర్డు పాత విధానంతోనే కొనసాగించాలని, విజిలెన్స్ కేసులు త్వరగా విచారించాలని స్ట్రక్చర్ కమిటీ నిర్ణయాలను వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. బుధవారం రామగుండంఆర్ జి త్రీ ఏరియా లో వివిధ గనులు ఓ సి పి 1, ఓసిపి 2, ఏ ఎల్ పి గనుల పైన నిర్వహించిన గేట్ మీటింగ్ లో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సొంతింటి పథకం అమలు చేయాలి పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ సమస్యలను పరిష్కరించాలనీ,డిస్మిస్ అయిన కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని, మెడికల్ ఫిట్ అయిన 300 మందికి త్వరగా పోస్టింగ్ ఇవ్వాలని అలాగే,క్లర్క్ పోస్టులకు వెంటనే పరీక్ష నిర్వహించాలనీ,సింగరేణికి రావలసిన రాష్ట్ర ప్రభుత్వ బాకాయిలు 51 వేలకోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు, ముష్కె సమ్మయ్య, కందికట్ల వీరభద్రం, బ్రాంచ్ సెక్రటరీ ఎమ్మార్సీ రెడ్డి, తోపాటుఅన్ని గనుల పిట్ కార్యదర్శులు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులు,జియం కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్, సేఫ్టీ మరియు వర్క్ కమిటీ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా, జైలు శిక్ష తప్పదు

– వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్

– డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ

84 మందికి కౌన్సెలింగ్, జరిమానా

వేములవాడ, ప్రభాతవార్త:

మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాతోపాటు జైలు శిక్ష తప్పదని వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ హెచ్చరించారు. వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 84 మందికి బుధవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. మద్యం సేవించి వాహనం నడపటం వల్ల వాహనంపై నియంత్రణ ఉండదని, మద్యం మత్తులో అతి వేగంగా, అజాగ్రత్తగా వాహనం నడుపుతారని, తద్వారా ప్రమాదాలు జరుగుతాయని, మీరే కాకుండా ఈ ప్రమాదంలో ఇతరులు బాధితులయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వీరిని కోర్టులో ప్రవేశ పెట్టగా 17 మందికి ఒక్కొక్కరికి 5వేల రూపాయల చొప్పున, 46 మందికి రూ. 2వేల చొప్పున, 21 మందికి రూ. 4వేల చొప్పున జరిమానా విధిస్తూ వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామ్మోహన్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

